## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ. 665 కోట్లతో

# ఈ ఏడాదిలో ఆరు రోడ్లు మంజూరు

మీడియా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 2లో




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం30, జూన్, 2024




## సాయి నగర్ వాసుల దారి..

# బురద దారి..!



- మట్టి దారిలో పేరుకుపోయిన బురద
- ఇళ్లలోకి వెళ్లేందుకు నానా యాతన
- ప్రమాదకరంగా డ్రైనేజీ
- పరిష్కరించాలని వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఆ కాలనీ వాసులు పిల్లాపాపలతో తమ ఇండ్లకు నడిచి వెళ్లేందుకే.. నానా అవస్థలు పడుతున్నారు. జాతీయ రహదారి నుండి తమ ఇంటికి నడుచుకుని చేరాలంటే నరకాన్ని చూడవలసి వస్తుంది. పెనుబల్లి మండలం బయన్న గూడెం పంచాయతి పరిధిలోని సాయి నగర్ కాలనీ లో పక్కా ఇళ్లను నిర్మించుకొని 10 సంవత్సరాలకు పైగా కొందరు నివాసం ఉంటున్నారు. వారి నివాస గృహాలకి వెళ్లాలంటే వాటర్ ప్లాంట్ పక్కనుండి చిన్నపాటి మట్టి రోడ్డు ద్వారా చేరుకుంటున్నారు. సరైన రోడ్డు సదుపాయం లేక మట్టి రోడ్డునే ఉపయోగించు కుంటున్నారు. చిన్నపాటి వర్షానికి మట్టి రోడ్డు చిత్తడి చిత్తడిగా మారి మోకాళ్ళ లోతు బురదలో నడిస్తే పరిస్థితి ఏర్పడింది. 2లో



## ఎస్సైలుగా పదోన్నతి పొందిన

# ఏఎస్సై పోలీస్ అధికారులు

ఎస్సైలుగా పదోన్నతి పొందిన అధికారులును అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం,(సూర్య బ్యూరో):** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన కట్టా సుబ్బారావు, జి.భీమా, విష్ణు మూర్తి, కె. సుబ్బారావు లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## డీఎస్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం



**ఖమ్మం,(సూర్య బ్యూరో):** మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పడకేసిన పారిశుధ్యం...

### నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న అధికారులు

### పట్టించుకోని నాధుడు లేడా....?



**కల్లూరు,సూర్య మేజర్ న్యూస్(జూన్29) :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శాంతినగర్ ,గోపాలకుంటలో పారిశుధ్యం పడకేసిందని వేగవంతంగా పారిశుధ్య పనులు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా శాంతినగర్ వాసులు మాట్లాడుతూ అడిగేవాడు లేకపోతే చేసే వారి నిర్లక్ష్యం ఏంటో స్పష్టంగా కనబడుతుందని వారి ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల ప్రభావం కనబడుతున్న పారిశుద్ధ్య పనులు చక్కబెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం సబబు కాదని వాపోయారు. 2వ పేజీలో...

## ఖమ్మం వైద్య చరిత్రలో

# ఒక మైలురాయి

మొట్టమొదటిసారిగా టి. ఏ.వి.ఆర్.విధానాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వెంకటేశ్వర హాస్పిటల్ వైద్య బృందం





2లో

**ఖమ్మం సూర్య (బ్యూరో) :** వైద్యరంగంలో ఒక వినూత్నమైన ప్రయోగం ఖమ్మంలోని వెంకటేశ్వర హాస్పిటల్ లో జరిగింది. 70 ఏళ్ల వృద్ధ మహిళకు క్రిటికల్ కార్డియాక్ కండిషన్ ను అత్యాధునిక ట్రాన్స్ క్యాథెటర్ అయోటిక్ వాల్ రిప్లేస్మెంట్(టి. ఏ.వి.ఆర్) విధానం ద్వారా విజయవంతంగా చికిత్స చేయబడిందని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్ష తేజ తెలిపారు.ఈ మైలురాయి ప్రక్రియకు ప్రముఖ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్ష తేజ పేర్ల నాయకత్వం వహించారు. తీవ్రమైన గుండె వైఫల్యం, అధిక రక్తపోటుతో బాధపడుతున్న రోగికి ఆమె కోమోరబిడిటీల కారణంగా సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ తో గణనీయమైన నష్టాలను ఎదుర్కొనే అవకాశం ఉన్నందువల్ల తక్కువ ఇన్వేసివ్ విధానం అవసరాన్ని గుర్తించి డాక్టర్ హర్ష తేజ టి. ఏ .వి.ఆర్ విధానాన్ని ఎంచుకున్నారు.

# ఆన్లైన్ పొరపాట్లతో విద్యుత్ జీరో బిల్లు సమస్యలు

**పేద ప్రజలందరికి కరెంట్ జీరో బిల్లు అమలు చేయాలి**
**మండల సిపిఎం పార్టీ డిమాండ్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గృహజ్యోతి పథకం ఆన్లైన్లో పొరపాటులతో పలువురికి కరెంట్ బిల్లుల సమస్యలు పరిష్కరించే విధంగా ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి స్కీమ్ జీరో కరెంట్ బిల్లు కొంతమంది అభ్యర్థులకు అందడం లేదు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ చేసేటప్పుడు జరిగిన పొరపాట్లతో కొందరు ఈ స్కీముకు దూరముగా మరి కొందరు ఇతర కారణాలతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అద్దె ఇంట్లో ఉండే పేదలకు ఒకే ఇంటి నుంచి మరో ఇంటికి మారినప్పుడు ఈ స్కీమును పొందడం సమస్యగా మారిందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ఏ మీటర్ నెంబర్ అయితే రాశారో అదే నెంబర్ కు జీరో బిల్ వస్తుందని మీటర్ నెంబర్ను మార్చుకునే ఆప్షను లేదని అధికారులు చెబుతున్నారని దీంతో అద్దె ఇల్లుకు మారిన లబ్ధిదారులు స్కీమ్ అందడం లేదని అన్నారు. పాత ఇంటి మీటర్కే గృహజ్యోతి వర్తించడం తో ఇంటి ఓనర్ లబ్ధి పొందుతున్నారని ప్రజలు మ్యాన్యువల్ గా ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం ప్రజా పాలనలో పోర్టల్ అప్లోడ్ చేయించింది. అలా అప్లోడ్ చేసే సమయంలో మీటర్ నంబర్లను తప్పుగా వేయడం లేదా స్కీముకు అసలు దరఖాస్తునే చేసుకోలేదన్నట్టుగా నాట్ అప్లోడ్ నమోదు చేయడంతో అర్హులకు స్కీమ్ అందడం లేదని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. లబ్ధిదారులు ఇదే విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకుపోయిన తమ చేతుల్లో ఏమీ లేదని చెబుతున్నారని ప్రజా పాలనలో పోర్టల్ లో తమకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వలేదని చెబుతున్నారని విమర్శించారు. కొత్తగా మీటర్ తీసుకున్న పేదలకు కూడా స్కీమ్ అందడం లేదని ప్రజా పాలన దరఖాస్తు సమయంలో మీటర్ నెంబర్ నమోదు చేయలేదని ఇప్పుడేమీ చేయలేమని అధికారులు చెప్పడంతో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిరంతరం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలకు నోచుకోవడం లేదని అన్నారు. వెంటనే ప్రజా పాలన పోర్టర్ లో ఎడిట్ ఆప్షన్ కల్పించి ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాగ బాలకృష్ణ, తోట ప్రసాద్, సుబ్బారావు, మురళి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ జెర్సీ టీ షర్ట్స్ ని పంపిణీ..మేదరి వీర ప్రతాప్



**సింగరేణి సూర్య న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్29))సింగరేణి గ్రామానికి చెందిన క్రికెట్ ఆడే టీంకు న్యూ జెర్సీ టీషర్ట్స్ ని శనివారం పంపిణీ. సింగరేణి మండల యువ నాయకుడు, మండల నాయకుల మేదరి(టోనీ)వీర ప్రతాప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి టీం ప్లేయర్లు ఆదర్ల హరి,నాగి,జాన్వెస్లీ,అమీర్,కాకటి సాయి, పెద్దమ్మ వెంకటేశ్,తురక అనిల్,సాంబ,సాయి,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకంపై రైతుల యొక్క అభిప్రాయాలు సూచనలు



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :** ముదిగొండ రైతు వేదిక లో ఏర్పాట్లు చేసిన ప్రత్యేక సమావేశంలో సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల మేలుకోసమే రైతు భరోసా పథకం ప్రవేశ పెడుతుందని , రైతుల సలహాలు సూచనల తో రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం రైతుల్ని ఆదుకునే ఆలోచన చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి మరియు అసిస్టెంట్ రిజిస్టర్ దశరథ రామ్ రెడ్డి, డిసిఓ ఆఫీస్, సొసైటీ వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, వ్యవసాయ అధికారిణి రాధ,రవి, అఖిల భానుప్రియ, ఏఈఓ మౌనిక, ముదిగొండ సొసైటీ సెక్రటరీ కె వెంకటరత్నం, సొసైటీ సిబ్బంది మరియు ముదిగొండ మండల రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది : ఎమ్మెల్యే



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు సదస్సులో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ బోర్రా రాజశేఖర్ సహకార సంఘం డిప్యూటీ రిజిస్టర్ వాల్య నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుంది రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం ప్రవేశపెట్టింది ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించేందుకు రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు అవగాహన సదస్సులు ద్వారా రైతులు ఇచ్చిన సలహాలు సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బంధు పథకం లో వేలాది కోట్లు నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు భరోసా పథకం ద్వారా అన్ని వర్గాల రైతులకు న్యాయం చేసేందుకు అమలు చేయడం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు గోదావరి జలాలను నింపి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామని అన్నారు సీతారామ ప్రాజెక్టు వలన వైరా మధిర సత్తుపల్లి నియోజకవర్గాల్లో లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**అదనపు కలెక్టర్ డి.మధుసూధన్ నాయక్**







**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 29 :** ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తప్పదని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. కలెక్టరేట్ లో సూపరింటెండెంట్ లు చెన్నాప్రగడ సత్యనారాయణ, డి. తిరుమలాచారి, హౌజింగ్ ఏఇ జి. శోభన్ బాబు లు పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పదవీ విరమణ పొందిన వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ ఉద్యోగంలో చాలా గుర్తింపు తెచ్చుకుని అంకితభావంతో పని చేశారని తెలిపారు. పదవీవిరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పదవీవిరమణ తరువాత జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, వెంకన్న అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయదారుల అభిప్రాయాలకు అనుగుణంగ్గాటతు భరోసా - జిల్లా వ్యవసాయాధికారి

**మండల రైతుల భరోసాపై సూచనలు స్వీకరించిన డీపవో..**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్29) మండలంలో ని వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకి ప్రతి రైతు భరోసాలు అందించాలని రైతులు వచ్చిన అధికారులను రైతు లేనిదే రాజ్యం లేదని రైతులు పంటలు పండిస్తేనే ఐదేళ్లు నోట్లోకి పోతాయని, రైతే భారతదేశానికి వెన్నుముక అని పెద్దలు చెప్పేదే కాదు ఇప్పుడు నిజమై చూపిస్తున్న రైతాంగం అలాంటి రైతులకు పదిహేను వేలే కాదు ఒక ఎకరానికి పాతికవేల రూపాయలు ఇవ్వాలని రైతులు రైతు పెట్టుబడులు ఖర్చులు ఎక్కువవుతున్నాయని సత్యం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా (పంట పెట్టుబడి సహాయ పథకం) అమలు రైతుల అభిప్రాయాలను అనుగుణంగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. శనివారం కారేపల్లి సోసైటీ కార్యాలయ అవరణంలో రైతు బంధుపై అభిప్రాయ సేకరణకు ప్రత్యేక మహాజన సభను సంఘం అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసభకు ముఖ్యఅతిధిగా జిల్లా వ్యవసాధికారి విజయనిర్మల హాజరై మాట్లాడుతూ రైతు భరోసా పథకం రూపకల్పనకు రైతుల సలహాలు, సూచనలు తీసుకుటుందన్నారు.రైతు బంధులో అనర్హులు లబ్ధిపొందుతున్నారనే అరోపణలపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల సూచనలు తీసుకుంటుందన్నారు. కారేపల్లిలో జరిగిన మహాజన సభలో రైతుల సూచనలను క్రోఢీకరించి ప్రభుత్వానికి పంపటం జరుగుతుందన్నారు.సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు భరోసాలో ఎకరాకు రూ.15వేలు రైతుకు అందించే క్రమంలో అర్హులకు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రైతులకు పంటల భీమా అమలు చేసి ఆదుకోవాలని కోరారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా, రుణమాఫీ అందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్,ఏవో కే.ఉమామహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిష్టార్ ఎన్.ఉషారాణి, సీనియర్ ఇన్స్పెక్టర్లు పీ.జగదీష్ కుమార్, వీ.ఇందుమతి, సోసైటీ డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య,ఇల్లంగి పాపమ్మ బానోతు హీరాలాల్, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, వడ్డే ఆదిలక్ష్మి, మధ్యాహ్నపు శ్రీనివాస్,కార్యదర్శి బల్లు హనుమంతరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు,వడ్డే అనంతరామయ్య, బానోత్ వీరభద్రం, పాలిక లింగయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, మబీఆర్ఎస్ నాయకులు పెర్ని వెంకటేశ్వరరావు, సుడిగాలి మన్మధరావు,సీపీఐ నాయకులు చెన్నంశెట్టి బూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనం వీడి జనావాసాల్లోకి కోతులు..

**స్కూల్ విద్యార్థులపై వానరసైన్యం దాడి..**

**చిన్నారులకి గాయాలు**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** ఓవైపు రోజు రోజుకీ కుక్కలు స్వైరవిహారం చేస్తుంటే.. మరోవైపు మేమున్నామంటూ కోతులు హడలెత్తిస్తున్నాయి. వానరాలు వనం వీడి జనంలోకి వచ్చి.. ఆహారం కోసం జనావాసాలపై దాడి చేస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. చిన్నారులను వణికిస్తున్నాయి.. మనుషులపై దాడులు చేస్తున్నాయి రోడ్డుపై వెళ్లే పిల్లలను కూడా హడలెత్తిస్తున్నాయి. నిన్నటివరకూ హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో కుక్కల బెడదతో హడలెత్తిపోయారు ప్రజలు. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా హైదర్సాయిపేట లో కోతులు స్వైరవిహారం చేస్తూ.. పాఠశాల పిల్లలను హడలెత్తిస్తున్నాయి. హైదర్సాయి పేట పాఠశాల ఆవరణంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో, పాఠశాల ఆవరణంలో పెద్దపెద్ద చెట్లు అధిక సంఖ్యలో ఉండటం వల్ల . కోతులు స్వైరవిహారంచేస్తూ ఉన్నాయి దీంతో చిన్న పిల్లలు కనిపిస్తే చాలు ఏకంగా దాడి చేస్తున్నాయి. హెదర్సాయిపేట పాఠశాల స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులపై అందరూ ఉండగానే పాఠశాలకు వచ్చిన పిల్లలపై దాడికి దిగి న వానరం. పాఠశాలలో రోజు రోజుకీ కోతుల బెడద పెరిగిపోతోంది. దీంతో పిల్లల తల్లిదండ్రులు భయంతో బెంబేలెత్తిపోతున్నారు.. సైకిల్ పై స్కూల్‌కి వెళుతున్న విద్యార్థులను కోతులు ఒక్కసారిగా చుట్టు ముట్టాయి. కోతుల దాడిలో పిల్లలకు కాలుకి గాయం కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కోతులతో ఉన్న ముప్పు గురించి గతంలో మండల పర్యటనలో భాగంగా హైదర్సాయి పేట గ్రామానికి వచ్చిన మంత్రి పొంగులేటి కి వినతి పత్రాన్ని అందజేయగా పల్లె ప్రకృతి వనం ఎక్కడి నుంచి వేరే చోటికి మానిపిస్తామని హామీ ఇచ్చారు అయినా సరే మంత్రి మాటలు లెక్కచేయని పంచాయతీ సిబ్బంది పాఠశాలకు వెళ్లే పిల్లల అనారోగ్యానికి కారణం అవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి పాఠశాల ఆవరణ నుంచి వేరే పరిసర ప్రాంతాలకు మార్చవలసిందిగా పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వానికి వేడుకుంటున్నారు





# నాగబత్తిని సేవలు చిరస్మరణీయం

**జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ.**





**వైరా. సూర్యమేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల కు పనితీరుతోనే గుర్తింపు అని, విద్యార్థులకు నిత్యం పాఠాలు బోధిస్తే వారి మనస్సుల్లో ని%శీ%డి పోతారని తను పనిచేసిన పాఠశాల ను తన పేరుతో గుర్తింపు తెచ్చుకున్న నాగబత్తిని భాస్కరరావు ధన్యజీవి అని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ పేర్కొన్నారు. వైరలో బాలికొన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చెరుకు మల్లీశ్వరి. అధ్యక్షత న జరిగిన సాంఘీకశాస్త్ర సహాయకునిగా ఇటీ వలే పదోన్నతి పై వచ్చి శనివారము పదవీ విరమణ చేయుచున్న నాగబత్తిని భాస్కరరావు సన్మానోత్సవం లో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగిస్తూ పనిచేసిన గుట్ట బడి పాఠశాల, సోమవరం పాఠశాల లను నందన వనం గా తీర్చి దిద్దారు అని, పిల్లలకు గురుకుల పాఠశాల లో సీట్లు అధికంగా వచ్చేలా కష్టపడి విద్యార్థులకు పాఠాలు చెప్పారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో వైరా మునిసిపల్ ఛైర్మెన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ మండల విద్యాభి వృద్ధి లో భాస్కర్ సార్ సేవలను ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమం లో వైస్ ఛైర్మెన్ ముళ్లపాటి సీతారాములు, వైరా మండల విద్యాధి కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ,ఖమ్మం కళా పరిషత్ అధ్యక్షులు నాగబతిని రవి ,బాణాల వెంకటేశ్వర్లు ,తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జీవి సూర్యప్రకాష్ రావు, రాష్ట్రఉపా ధ్యాయసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వర ప్రసాద్, పీఆర్ టీయు. మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, యుటీయఫ్. జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్, టీపీటియఫ్. బాధ్యులు రాంబాబు, యస్. టీ. యఫ్. బాధ్యులు ఉపేందర్, ప్రకాశం ,అమ్మా ఆత్మ కమిటీ ఛైర్మెన్ అనిత, పాఠశాల ఉపాధ్యాయిని లు గాయత్రి ,రమాదేవి ,సుశీల ,సంరిన్ ,సుజాత రామలక్ష్మి, శిరీష ,ప్రేమలీల. తదితరులుపాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారం చేయాలి



వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లను ఆదేశించిన సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం భవిష్య మెడికల్ అకాడమీ విద్యార్థులకు మంత్రి తుమ్మల అభినందనలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 29 :** గత వారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో ఖమ్మం భవిష్య మెడికల్ అకాడమీకి చెందిన ఎస్ కె సన 438/440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకర్ గా, ఈ దివ్య 436/440 ఎస్ రాధాకృష్ణ సాయి 436/440 మార్కులు సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. చక్కటి మార్కులు సాధించి తెలంగాణ నెంబర్ 1 ర్యాంకర్ గా నిలిపిన అకాడమీ చైర్మన్ బండి రామిరెడ్డిని డైరెక్టర్ శ్రీలతను, విద్యార్థులను అభినందించి సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత డాక్టర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కల్లూరు తెలంగాణ గ్రామర్ స్కూల్ లో చదివిన ఎస్ కె సన, ఈదర దివ్య లను వారి తల్లదండ్రులను ఎస్ కే. ఏసుబు, ఈదర మరేశ్ లను జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు అభినందించారు. జి ఎం . వి.ఎస్ ఎస్.మూర్తి, ఏ జి ఎం . శీలం చెన్నారెడ్డి, శీలం దుర్గలత, ప్రిన్సిపాల్ సుమలత, రజనీ సీనియర్ అధ్యా పకులు భాస్కరరావు , నరేంద్ర కుమార్, రవీంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్ నాగేశ్వరరావు, నరసింహారావు రాంబాబు, రాహుల్, సత్యనారయణ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



# జల్లేపల్లి గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** జల్లేపల్లి గ్రామంలోముమ్మరంగా పారిశుధ్య పనులు పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. మల్టీ పర్పస్ వర్కర్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ఇండ్లు, పరిసరాలతో పాటు మొత్తం గ్రామంలో నీళ్లు నిల్వకుండా చేయడం, దోమల నివారణకు ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వేయడం, తాగునీటి ట్యాంకులను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు.. ఎక్కడ నీటి నిల్వలు ఉన్నా మట్టితో పూడ్చడం, డ్రైనేజీలు క్లీన్ చేయడం, డీసిల్టింగ్, రోడ్లు, వీధులు ఊడ్చడం, ఇనిస్టిట్యూషన్లు క్లీన్ చేయడం, వాటర్ ట్యాంక్‌లు శుభ్రపరుచడం, వీధులు, మురుగు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రెయింగ్‌తో పాటు నీటి గుంటల్లో ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వేయడం చేస్తున్నారు. డెంగీని అరికట్టే విధంగా ఖాళీ డబ్బాలు, టైర్లు తదితరాలను తొలగిస్తున్నారు. ప్రజలు సహకరించాలి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజలు ఇండ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి. ఎక్కడ గుంటలు ఉన్నా, నీళ్లు నిలిచినా సమాచారం ఇస్తే పరిష్కరిస్తాం.

# నా వార్డు సమస్యలను పరిష్కరించండి మహాప్రభో



- లేకుంటే కౌన్సిలర్ పదవికి రాజనామా చేస్తా...
- ఒకటో వార్డు కౌన్సిలర్ వారా రవి ఆవేదన ...

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-గత నాలుగేళ్లుగా వార్డులో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని లేనిచో తాను వార్డు కౌన్సిలర్ గా రాజీనామా చేయడానికి అయినా సిద్ధమేనని ఒకటవ వార్డు కౌన్సిలర్ వారా రవి స్పష్టం చేశారు. శనివారం నాడు జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రవి తన ఆవేదనను వెలిబుచ్చారు. అసలే తనది కొత్తగా ఏర్పడ్డ వార్డు అని, గతంలో గ్రామ పంచాయతీలో ఉండేదని, మున్సిపాలిటీలో కలిస్తే వార్డు పరిస్థితి మారుతుందని ప్రజలు ఆశపడ్డ విధంగా జరగలేదని ఆయన అన్నారు. పశు సంపద ఎక్కువగా గల ఈ వార్డులో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు లాంటి సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. వార్డు ప్రజలకు ఏమి చేయలేకపోతే తాను ఈ సీట్లో ఎందుకని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లు ఇప్పటికైనా తన వార్డుకు వచ్చి పరిస్థితిలను గమనించాలని ఆయన కోరారు.

## ధర్మపురి శ్రీనివాస్ మృతి కి సంతాపం వ్యక్తం చేసిన ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- మాజీ పీసీసీ అధ్యక్షులు పెద్దలు శ్రీ ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని తెలియజేసారు. ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి, స్వరూప, పట్టణ ఉపాధ్యక్షుడు హైజాక్, సీనియర్ నాయకులు బొల్ల సూర్యం, తాళ్లపల్లి ఈశ్వర్ గౌడ్, గుండంపల్లి సతీష్, మాజీ కౌన్సిలర్ కమల్ కోరి, బండారి రాములు, పర్రె శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్, రామకృష్ణ ,సిహెచ్. శంకర్ చౌదరి, సి హెచ్ ఎన్ వర్మ, ప్రకాష్, తదితరులు ఉన్నారు.

## పరామర్శలతో కిక్కిరిసిపోయిన మడత క్యాంప్ ఆఫీస్



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) - ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రామ వెంకట్ గౌడ్ మతమూర్తి ఈ నెల 22న వరంగల్లో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. గాలి మార్పిడి కోసం ఇల్లందుకు వచ్చిన మడత రమను పట్టణంలోని ప్రముఖులు పరామర్శించి వెళ్తుండడంతో ఏక్తా హౌస్ క్యాంప్ ఆఫీస్ కిక్కిరిసిపోయింది. పట్టణంలోని కుల సంఘాల నాయకులతోపాటు, వివిధ వ్యాపార సంస్థల అధిపతులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పత్రికా విలేకరులు, అభిమానులు పెద్దఎత్తున మడత దంపతులను కలిసి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.



## నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోలీసులపై క్రమశిక్షణా చర్యలు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు
- నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) - నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలు కానున్న 3 కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పోలీసు శాఖలో పనిచేసే ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరోజు పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## సాగు భూములకి రైతుబంధు ఇవ్వాలి



అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్న్యూస్)- పట్టా పాస్ పుస్తకంతో సంబంధం లేకుండా సాగులో ఉన్న భూములు అన్నిటికీ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వాలని వ్యవసాయ పరపతి సహకార సంఘం గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన రైతు భరోసా (పెట్టుబడి సాయం) అమలకై సొసైటీల ఆధ్వర్యంలో రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకునేందుకు సర్వసభ సమావేశాలు నిర్వహించమని ఆదేశం ఇవ్వడంతో శనివారం గుంపెన సొసైటీలో అధ్యక్షులు ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డిసిఓ కుషిద్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టా పాస్ పుస్తకం తో సంబంధం లేకుండా పహాని లో ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశామని. ఈ విధంగా రైతు భరోసా పథకం అమలు చేస్తే సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష, సొసైటీ సీఈవో సున్నం వెంకటేశ్వర్లు, ఏఈఓ సంధ్యారాణి సొసైటీ ఉపాధ్యక్షులు నల్లమోతు రమణ, సొసైటీ డైరెక్టర్లు రామయ్య, ఆంజనేయులు, రైతులు కిషోర్, ఏసుబాబు, సిబ్బంది సురేందర్, వేణు, రాములు, హరీష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## డిఎస్ మృతి బాధకారం - టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) - కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ మృతి భాదకారమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డి.శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.



# నిరుపేద కుటుంబానికి చేయూత

**– ఎస్సై మధు చేతుల మీదుగా వితరణ**
**– చేయుతనిచ్చిన చేతన మీ సేవ నిర్వాహకులు'రంజిత్ నాయక్...**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం పట్టణం సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చేతన మీ సేవా నిర్వహకులు రంజిత్ నాయక్ చేయూతనందించి తన భ్రాతృత్వాన్ని చాటుకున్నారు... వివరాల లోనికి వెళ్తే ఈ క్రింది విధముగా ఉన్నాయి. సుభాష్ నగర్ కాలనీకు చెందిన బానోత్ సుభద్రకు భర్త మరణించగా, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో ఒక కుమారుడు రాకేష్ చదువును మానివేయగా, కుమార్తె చిట్టి మానసిక వికరాంగురాలు. కాగా సుభద్రకు గుండెజబ్బుతో పాటు వెన్నుపూసకు దెబ్బ తినటంతో ఇంటికే పరిమితమయింది. తినటానికి కనీసం తిండి లేక ఇల్లు గడవని స్థితిలో ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతుంది. సహాయానికై పట్టణంలోని చేతన మీ సేవా నిర్వహకులు రంజిత్ నాయక్‌ను స్థానిక బీఆర్‌ఎస్ నాయకురాలు సీతామహాలక్ష్మీతో సుభద్ర ఆశ్రయించి కన్నీళ్లు పెట్టుకొని గోడును వెళ్లబోసుకుంది. చలించిన రంజిత్ నాయక్ వెంటనే బియ్యం, నిత్యవసర సామాగ్రి, సరిపడ కూరగాయలు, ముగ్గురు పిల్లలకు తొమ్మిది జతల బట్టలను తీసుకొని ట్రాఫిక్ ఎస్సై మధు చేతుల మీదుగా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇప్పించారు. అదేవిధంగా రాకేష్ చదువు మానేశాడని తెలియటంతో వెంటనే ఆ విద్యార్థికి కావాల్సిన నోట్‌బుక్స్, యూనిఫాంలను ఇచ్చి ప్రభుత్వ హైస్కూల్‌కు స్వయంగా తీసుకొని వెళ్లి తిరిగి పాఠశాలలో చేర్పించాడు. ఈ సందర్భంగా ఎస్సై మధు మాట్లాడుతూ... నిరుపేద మహిళ ఆర్థిక ఇబ్బందులతో ఉండటం తనను కలిచివేసిందని అన్నారు. ఇటువంటి కుటుంబానికి అండగా నిలిచిన రంజిత్ అభినందనీయుడని కొనియాడారు. ఈ కుటుంబానికి తగిన సహాయం చేసేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ మాన్‌సింగ్ ఆర్థిక సాయంను అందచేశారు. ఈ కార్యక్రమంలో మథర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్టు నిర్వహకులు కొప్పుల మురళీ, ఎస్.కే.షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డాం నిర్మాణ పనులు ఇకనైనా మొదలు పెట్టండి





కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని వీరపురం గ్రామంలో చెక్ డాం నిర్మించి గత సంవత్సర వర్షాలకి మొత్తం కొట్టుకొని పోయిందని, దాని కింద వరి పంట చేసుకుని రైతులు చాలా మంది ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇకనైనా మరమ్మతులు చేయగలరని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన బిర్యానీ పాయింట్ ను సందర్శించిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ బిసిఎం రోడ్ లోని వెల్కమ్ బిర్యానీ పాయింట్ లో శనివారం తెల్లవారుఝామున విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం కాగా డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. దగ్గమైన ఫర్నిచర్, ఇతర సామాగ్రిని పరిశీలించారు. బిర్యానీ పాయింట్ యజమాని సయెద్ అజీమ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్ ఏఈ ప్రతాప్ తో మాట్లాడారు. ప్రమాదవశాత్తు జరిగిన నష్టానికి కొంత మేర నష్ట పరిహారం అందేలా విధ్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో అడపాల వెంగళరావు, ఎం జగదీష్, మాలోత్ కోటి నాయక్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి గోడౌన్లలో భద్రపరిచే సామానులు పాడైపోకుండా జాగ్రత్త వహించాలి

**–ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– జీసీసీ ద్వారా గిరిజనుల నుండి సేకరించే అటవీ ఫలాలు ,ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు, సరఫరా చేసే సామాగ్రికి సంబంధించిన ప్రతి వస్తువు రిజిస్టర్లో నమోదు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం పాల్వంచలో జిసిసి గోడౌను కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల నుండి సేకరించే సీజన్ ను బట్టి అడవులలో దొరికే అటవీ ఫలాలు మధ్య దళారుల బారిన పడకుండా నేరుగా డిఆర్ డిపోలకే గిరిజనులు తీసుకువచ్చేలా సంబంధిత జిసిసి మేనేజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.అలాగే ఆశ్రమ పాఠశాలలకు, వసతిగృహాలకు, గురుకులాలకు సరఫరా చేసే బియ్యం, పప్పు, నూనెలు,కాస్మోటిక్ మరి ఇతర సామాన్లు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేసి ఏ పాఠశాలకు ఎంత సరఫరా చేస్తున్నది వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని, అదేవిధంగా గిరిజనుల నుండి సేకరించే వివిధ రకాల అటవీ ఫలాలు ఎంత మేర తీసుకుంటున్నది వారికి సకాలంలో పైకం అందిస్తున్న వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిసిసి సిబ్బంది ఇంటింటికి తిరిగి వారు సేకరించే అటవీ ఫలాలు డిఆర్ డిపోలకే అందించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. జిసిసి గోడౌన్లలో భద్రపరిచే సామానులు పాడైపోకుండా తగు జాగ్రత్తలు వహించాలని ,బియ్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే ముక్కిపోయి పురుగులు పట్టే అవకాశం ఉందని, స్టాక్ వచ్చిన వెంటనే సంబంధిత పాఠశాలలకు, వసతి గృహాలకు, సరఫరా చేయాలని సీజన్లను బట్టి సరఫరా చేసే పండ్లు తాజాగా ఉన్నవి మాత్రమే అందించాలని అన్నారు. ముఖ్యంగా బాలికల ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే కాస్మోటిక్ విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన జిసిసి సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను రిజిస్టర్లను ,బిల్లు బుక్కులను, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఏటిడిఓ చంద్రమోహన్, జిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా పథకం ప్రతి రైతుకు అందించాలి



**–సొసైటి చైర్మన్ మండె**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింప చేయాలని సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అన్నారు. శనివారం కొత్తగూడెం ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు ఇటివల ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంపై రైతులయొక్క సూచనలు, సలహాల నిమిత్తం ప్రత్యేక మహజన సభ సమావేశం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహజన సభసమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు మాట్లడతూ, జిల్లాలోని రైతుల నుండి రైతు భరోసా పథకంపై అభిప్రాయలు సెకరించి అట్టి అభిప్రాయలను ప్రభుత్వంనకు పంపుతామని "రైతు భరోసా పథకమ్‌పై సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు. అనంతరం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ ఈ ప్రత్యేక మహజన సభలో సొసైటి డైరెక్టరు, రైతులు తెలియజేసిన అభిప్రాయలను రికార్డు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ సంధర్బంగా ఇటివల ప్రభుత్వం ప్రకటించిన ఆదర్శ రైతులు అయిన వేల్పుల మల్లేష్, తాళ్లూరి పాపారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లును సొసైటి తరుపున ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఆదర్శ రైతుల వ్యవసాయంలో అవలభించే పధతులను రైతులకు వివరిస్తూ, వారి యొక్క అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధనపు వ్యవసాయ సంచాలకులు డి.రమేష్, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, మానిటరింగ్ అధికారి జే.సోమయ్య, డిసిసిబ్యాంకు కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతిరాగమయి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం మండలాల అగ్రికల్చర్ అధికారులు బి.రాజేశ్వరరి, నర్మధ, బి.గోపాలరావు, ఎక్స్ ఎఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, సొసైటి డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, బండి అమృతరావు, తీట్ల విజయకూమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాస్ రావు, కంటేం సత్యనారాయణ, సొసైటి సెక్రటరి పండ్ల సారయ్య, ఆదర్శ రైతులు తాళ్లూరి పాపారావు, గొట్టి పాటి వెంకటేశ్వర్లు, రైతులు దర్మరాజుల శ్రీహరి, మడిపల్లి శ్రీనివాస్. తాళ్లురి ధర్మరావు, కోమారి రవీంధర్, కోటేష్, ఇంటూరి జనార్ధన్ రావు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన కరపత్రాలు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మావోయిస్టుల స్వార్థ ప్రయోజనాల కోసం అమర్చిన మందు పాతరలు పేలి అమాయక ప్రజలు బలవుతున్నారంటూ మండలంలోని లక్ష్మీపురం, కిచ్చనపల్లి, గ్రామాలలో మర్కోడు టు రేగళ్ల రోడ్లలో మావోయిస్టులకు వ్యతిరేకంగా పలుచోట్ల కరపత్రాలు వెలిశాయని స్తానిక ఎస్ఐ రతీష్ శనివారం ప్రకటణలో తెలిపారు. మావోయిస్టులు ఆదివాసీల అండతో బ్రతుకుతూ వారి ప్రాణాలనే బలితీసుకుంటున్నారని, వాజేడు మండలం జగన్నాదపురం ఆటవి ప్రాంతంలో మావోలు అమర్చిన ఈఐడీ పేలి ఇల్లెందుల ఏసు అలాగే బీజాపూర్ జిల్లా నడపల్లికిచెందిన జో అనే మహిళ మృతిచెందారన్నారు. అమాయక ప్రజలు వారి మనుగడ కోసం నిత్యం అడవిలో సంచరిస్తారని ఈ క్రమంలో మావోయిస్టులు ఆత్మ రక్షణ పేరుతో అమర్చిన మందు పాతరలు పేలి అమాయక గిరిజనులు దలితుల బలౌతున్నారని, మందు పాతరలకు బలై మృతిచెందిన ఇల్లెందల ఏసు జో కుటుంబాలు రోడ్డున పడ్డారని ఈ దశ్చర్యకు పాల్పడిన మావోయిస్టులు బాధ్యత వహించాలని అన్నారు.

సూర్య
ఆదివారం 30, జూన్ 2024

# సమ్మె ను విరమించిన మున్సిపల్ కార్మికులు

**-మున్సిపల్ కార్మికుల మొత్తం పెండింగ్ నిధులు చెల్లిస్తాం**
**-ఎమ్మెల్యే కోరం,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**






ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - గత మూడు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు హామీతో శనివారం సమ్మెను విరమించారు. ఇల్లందు మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ పాలకవర్గం సుమారు రూ 90 లక్షల మేరకు బకాయిలు ఉండడంతో మూడో రోజు అయిన శనివారం ఐఎఫ్టియు నాయకులూ యాకుబ్ షావలి ఆధ్వర్యంలో విధులు బహిష్కరించిన మున్సిపల్ కార్మికులు పట్టణంలోని పాత బస్టాండ్ నుండి బయలుదేరిన ప్రదర్శన బుగ్గ వాగు, రైల్వే బ్రిడ్జి మీదుగా కొత్త బస్టాండ్,గోవింద్ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం కార్యాలయం చేరుకొని గేటు ముందు ధర్నా నిర్వహించారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యేందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం గేటు దగ్గరికి రావడంతో ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు అడ్డుకొని తమకు రావలసిన పెండింగ్ బకాయిల సమస్యల విషయాన్ని వివరించారు. కౌన్సిల్ సమావేశంలో తమ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించి సమావేశానికి వారిని సాగనంపారు. సమావేశం అనంతరం తిరిగి వస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దోమలపాటి వెంకటేశ్వరరావును తమ సమస్యలు ఏం చేశారని అభ్యర్థించిన మున్సిపల్ కార్మికులకు స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కమిషనర్ ను పిలిపించి 13 నెలల ఏరియర్ స్ ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు జోక్యం చేసుకొని మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ను 40 లక్షలు అడిగామని మోడల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో చిన్న పనులు ఉన్నాయనివాటిని పూర్తి చేసి దసరా నాటికి షాపింగ్ కాంప్లెక్స్‌ను కిరాయికి ఇచ్చి వచ్చిన అడ్వాన్స్ ని కార్మికుల మొత్తం పెండింగ్ బకాయిలను దసరా నాటికి చెల్లిస్తామని చెల్లించిన తర్వాతే నా పదవీకాలం ముగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకు మున్సిపల్ కార్మికులు ఐఎఫ్టియు నాయకులు యాకూబ్ షావలి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు సమ్మె విరమించి సోమవారం నుండి విధులకు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టుయు నాయకులు యాకుబ్ షావలి మాట్లాడుతూ సమ్మె చేసి 13 నెలల బకాయి సాధించిన కార్మికులకువిప్లవ జేజేలు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో సమ్మె విరమణ కు సహకరించిన మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రాన్ మీడియాకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శిలు, మల్లెల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి గురునాథం, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాయని కృష్ణ భారతి, మహేష్ సదా, భూలక్ష్మి, కుమార్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, జలంధర్ రెడ్డి, ఉమా ఎల్ల బాయ్, రాజమ్మ రాజు,రఫీ రెడ్డి,సాల్మన్ రాజ్, రాజు,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**-సాగునీటి వనరుల కేటాయింపులో జిల్లాకు అన్యాయం చేస్తే ప్రజల తిరుగుబాటు తప్పదు**
**-విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో జిల్లాకు అన్యాయం చేసి ప్రాజెక్టుల ద్వారా ఇతర జిల్లాలకు సాగునీరు అందిస్తే ప్రజల తిరుగుబాటు తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 లో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టు మొదటి విడత రన్నింగ్ పంపును ప్రారంభించారని దీని ద్వారా ఆగస్టులో 1,50,000 ఎకరాలకు సాగనీరు అందించే లక్ష్యం అని ప్రభుత్వం చెబుతుందని కానీ ఈ జిల్లా నుండి ప్రాజెక్టు పైప్లైన్ ద్వారా ఇతర జిల్లాలకు నీటి సరఫరా చేసి ఈ జిల్లా సాగుకు అన్యాయం చేస్తున్నారని దీనివలన సాగునీళ్ల కోసం ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా భద్రాచలం పినపాక ఇల్లందు కొత్తగూడెం నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కేటీపీఎస్ ఏబిసిడి ప్లాంటు తీసివేయడంతో 1500 మంది కార్మికులు నష్టపోయారని ప్రస్తుతం ఐదు ఆరు ఏడు ప్లాంట్లు నడుస్తున్నాయని కొత్త ప్లాంటు నిర్మించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రస్తుతం కేటీపీఎస్ ద్వారా వస్తున్న పొల్యూషన్ వలన పాల్వంచ పట్టణ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని దీని నుంచి ప్రజలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు సి ఎస్ ఆర్ పాలసీని అమలు చేసి పాల్వంచ పట్టణ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పరిశ్రమలలో ప్రభుత్వ ఉద్యోగులు ఇతర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నప్పటికీ ఈఎస్ఐ హాస్పిటల్ లేకపోవడం వలన హైదరాబాదు లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సదుపాయం పొందాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకని జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పోడు సాగుదారుల సర్వే చేసి కొంతమందికి మాత్రమే పట్టాలు ఇచ్చిందని నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం సర్వే చేసిన వారందరికీ పట్టాలు ఇచ్చే విధంగా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. పాల్వంచ కొత్తగూడెం రెండు పట్టణాలను కలిపి కార్పొరేషన్ చేయడం వలన మరింత అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని అన్నారు. పాల్వంచ కొత్తగూడెం అనుసంధానంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ రైతు రుణమాఫీ భరోసా వంటివి జిల్లాలో రైతాంగానికి అందలేదని తక్షణమే రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో వ్యవసాయ కార్మికులకు 12000 ఇస్తామని హామీ గురించి ఎక్కడ ప్రస్తావించడం లేదని వ్యవసాయ కార్మికులకు ఈ పథకాన్ని తక్షణమే వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పాల్వంచలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేస్తున్నట్టు హడావుడి చేశారని కానీ ఆచరణ రూపం దాల్చలేదని జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని ఆయన సూచించారు. ఏజెన్సీ జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఎంబీ నర్సారెడ్డి కే బ్రహ్మచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు పాల్వంచ టౌన్ కార్యదర్శి దొడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట రుణాలు మొత్తం మాఫీ చేయాలి

**-చైర్మన్ బిక్షం సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం**
**-రైతు భరోసా పథకం పై సలహాలు, సూచనలు సేకరించిన డిఏఓ బాబురావు**





జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శనివారం ప్రత్యేక మహాజన సభ కార్యక్రమం సొసైటీ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి బాబురావు హాజరై రైతు భరోసా పథకం గురించి ప్రభుత్వ విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. గతంలో సహకార సంఘాల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను షరతులు లేకుండా మాఫీ చేయాలని సహకార సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. సొసైటీ చైర్మన్ చిమలపాటి బిక్షం మాట్లాడుతూ రైతుల రుణాలను ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ 2 లక్షలను తక్షణమే రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. గతంలో మాన్యువల్ పహానిలపై రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ వర్తింపచేయాలని ప్రభుత్వానికి జిల్లా సహకార బ్యాంకు కి నివేదిక పంపనున్నట్లు బిక్షం తెలిపారు. సుమారు 1000 లోపు మ్యానువల్ పహానిల పైన రుణాలు తీసుకున్న రైతులు ఉన్నారని ప్రభుత్వం ప్రకటించిన విధంగా రుణమాఫీ చేస్తే వీరంతా నష్టపోతారని పేర్కొన్నారు. ఈ మహాజన సభ సమావేశంలో ఏడిఏ రమేష్, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ ఏ లక్ష్మీ హరిత, ఏవో రఘు దీపిక, సొసైటీ సీఈవో రమణారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు యల్లంకి సత్యనారాయణ, చాపలమడుగు రామ్మూర్తి, జవహర్లాల్,హేమ్లు, కల్లోజి రజిని, తిరువెంగళరాజు, వెంకయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రగడ

**-అనవసర విషయాలను రాద్ధాంతం చేయవద్దని వైస్ చైర్మన్ ను మందలించిన చైర్మన్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మున్సిపాలిటీ లో శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ లకు మధ్య దుమారం చెలరేగింది. సమావేశంలో పొందుపరిచిన ఎజెండా అంశాలను వైస్ చైర్మన్ లేవనెత్తి చూపెడుతుండగా ఇరువురి మధ్య పెద్ద ఎత్తున గలాటా చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆవశపరుడైన చైర్మన్ వైస్ చైర్మన్ పై గంభీరమైన స్వరంతో వైస్ చైర్మన్ ను మందలించినట్లు తెలియ వచ్చింది. సమావేశ మందిరంలో చైర్మన్ కు సంబంధించిన వ్యక్తిగత విషయాలను తొలత వైస్ చైర్మన్ ప్రస్తావిస్తుండటంతో ఆవేశపరుడైన చైర్మన్ దమ్మాలపాటి వైస్ చైర్మన్ కు సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికి వినకపోవడంతో తీవ్ర ఆవేశపరుడైనట్లు తెలిసింది. కాగా ఇదంతా శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలోనే జరగడం గమనార్హం. ఈ వర్షాకాలం సీజన్లో వార్డులందు పారిశుధ్య పనులను పర్యవేక్షించవలసి ఉండగా ఇలా ఒకరి వ్యక్తిగత విషయాలను మరొకరు బజారున పడవేసుకోవడం అన్నది విస్మయానికి గురిచేస్తుంది.



# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి





– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం రూ 2710 కోట్ల పంట రుణ లక్ష్యానికి మార్చి చివరి వరకు రూ.1400.24 కోట్లు రుణాలు అందించామని అధికారులకు తెలిపారు.రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. హెచ్ డి ఫ్ సి బ్యాంక్ , ఐసిఐసిఐ తక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.రైతుబంధు, రైతు బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను పంట రుణాలకు జమ చేసుకోవడానికి వీలు లేదని, సదరు నియమాలను బ్యాంకర్లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జిల్లా లో పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలలో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో,పట్టణ ప్రాంతాలలో వున్న స్వశక్తి సంఘాలు వున్న ఎన్ పీ.ఏ రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు.యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, రాయితీల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజలకు ఆదాయం చేకూర్చాలని తెలిపారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో వారి అభివృద్ధి కొరకు కూరగాయల సాగు, నర్సరీలు, కోల్డ్ స్టోరేజ్,వ్యవసాయం సులువుగా చేసుకునేందుకు వీలుగా ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లకు అవసరమైన రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లకు తెలిపారు. డి ఆర్ డి ఏ, వ్యవసాయ శాఖ ,బ్యాంకర్లు దీనిపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం నాబార్డ్ కు సంబంధించిన జిల్లా 2024–25 రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు .ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన , లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి ,జిల్లా సంక్షేమ అధికారి సంజీవరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఏడిఏ రవి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి వో పృధ్వి, సుజిత్ కుమార్ డిడిఎం నాబార్డ్, వివిధ బ్యాంకు మేనేజర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ.600/-లకు పెంచాలి



– అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం

పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్) – వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని పాల్వంచ మండలం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐపికెఎంఎస్) ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పూణెం రమేష్ మాట్లాడుతూ... వ్యవసాయంలో యాంత్రికరణ పెరగడంతో వ్యవసాయ కార్మికులకు ఉపాధి తగ్గిపోతున్నదని. సంవత్సరంలో కనీసం 6 నెలలు కూడా పని దొరకడం లేదని నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలనలో వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని. కనీస వేతనం 600 రూపాయలు పెంచాలని, 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి నెలకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాల కోరారు. వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలని. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు హామీ ఇచ్చిన విధంగా రూ.12 వేల జీవన భృతిని వెంటనే ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి ఇచ్చే విధంగా భీమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్– మాస్ లైన్ ప్రజాపంద పార్టీ, ప్రజాసంఘాల జిల్లా, మండల నాయకులు నిమ్మల రాంబాబు, గోనెల రమేష్ ,నీలం భాస్కర్, పగిడిపల్లి సంజీవరావు, రామారావు పాల్గొన్నారు.

## విజేతలకు భగవద్గీత గ్రంథాన్ని బహుకరించిన డాక్టర్ సతీష్ ఖండేల్వాల్

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఏకల్ అభియాన్ ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ ఇ అంచల్ సమితి ఇల్లందు ఆధ్వర్యంలో ఏకల్ అభియాన్ కార్యాలయం లో నిర్వహించిన ఇల్లందు టేకులపల్లి మండలాల సంచ్ ఆచార్యులకు దేశభక్తి గీతాలా పన పోటీలలోశనివారం హాజరై ప్రథమ స్థానం పొందిన కొత్త తండా ఆచార్య బానోత్ ఉషా, ద్వితీయ స్థానం పొందిన బోయితాండా అజ్మీర కావేరి, ధర్మారం తండా భానోత్ లలిత, కట్టుగుడెం భానోత్ రమాదేవి లకు భగవద్గీత గ్రంథాం తోపాటు నగదు బహుమతులను ఇల్లందు వాసి సంఘసంస్కర్త డాక్టరేట్ అవార్డు గ్రహీత గాయత్రీ పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అందించారు.ఈ సందర్భంలో డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ దైవభక్తి దేశభక్తి కలిగిన వారంతా ఉన్నత స్థాయిలలో ఉన్నారని అటువంటి బోధనలు చిన్ననాటి నుండి చిన్నపిల్లలకు బోధిస్తున్న ఏకల్ అభియాన్ ఆచార్యులకు కార్యకర్తలందరికీ అభినందనములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంచల్ సమితి బాధ్యులు వాసుదేవరావు, అభియాన్ ప్రముఖ్ హరిలాల్‌నాయక్, ఇల్లందు టేకులపల్లి మండలాల ఆచార్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న అధికారిని సన్మానించిన బ్యాంక్ సిబ్బంది



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – చంద్రుగొండ మండలం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు మూడు సంవత్సరాలుగా ఫీల్డ్ ఆఫీసర్ గా సేవలందించిన త్రినాద్ ని బ్యాంక్ సిబ్బంది మరియు బ్యాంకు మిత్రులు గ్రామ దీపికలు ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఏ.రవికుమార్ మాట్లాడుతూ.. ఫీల్డ్ ఆఫీసర్ గా తన విధులను ఎంతో కష్టమైన ఇష్టంగా చేస్తూ వచ్చిన ప్రతి ఖాతాదారునికి ఒక కుటుంబ సభ్యుడిగా గౌరవిస్తూ బ్యాంకుకు తన అమూల్యమైన సేవలు అందించడం జరిగిందని అదేవిధంగా ఎన్నో సమస్యలను బ్యాంకు మేనేజర్ వద్దకు రాకుండా తన వంతు కర్తవ్యంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ఖాతాదారులకు సేవలు అందించడం ద్వారా తన యొక్క ముద్రను చంద్రుగొండ బ్రాంచ్ నందు ఉంచటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ... నా తోటి ఉద్యోగిగా కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా మాకు తోడ్పాటు అందిస్తూ ఎంతో నిబద్దతతో పనిచేయటం జరిగిందని తెలిపారు. అదే విధంగా క్యాషియర్ కిషన్ మాట్లాడుతూ వచ్చిన ఖాతాదారులకు నొప్పించకుండా వారికి సేవలందించిన గొప్ప ఫీల్డ్ ఆఫీసర్ గా ఖాదాదారులకు గుర్తుండిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కల్పన, బ్యాంక్ సత్యం, బ్యాంక్ మిత్రలు పుష్పాంజలి, కుమారి, కృష్ణ ప్రసాద్, రామకృష్ణ, సి.సి రాజేందర్, ఖాతాదారులు సంకాశంకర్, సంకాసునీల్, సాయి, ఐకెపి సిబ్బంది, వివోఏలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం లో అవకతవకలు

**-సామాజిక తనిఖీలో వెలుగు చూసిన నిజాలు**
**-ఈజీఎస్ పనులపై కొరవైన అధికారులు పర్యవేక్షణ**
**-ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్లకు మస్టర్లు**



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలో జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనఖీ ప్రజా వేదిక నిర్వహించారు. దీనిలో భాగంగా సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీలు పలు నిజాలు బయటపడ్డాయి. అన్ని పంచాయతీలలో కార్యదర్శులు రోజు గారి దివాస్ ప్రతి నెల చివరి వారంలో నిర్వహించాలి కానీ ఎవరు నిర్వహించడం లేదని కొందరు కార్యదర్శులకు దీనిపై అవగాహన లేదని ఒప్పుకున్నారు. పని జరిగే ప్రదేశంలో మూడు రకాల ఫోటోలు తీయాలి కానీ ఒక రకం ఫోటో మాత్రమే తీస్తున్నారు. రోలు కాల్ చేయడం లేదు . చాలా రకాల పనులకు నేమ్ బోర్డులు లేవు. సంతకాలు లేకుండానే మస్టర్లు వేస్తున్నారు. పెద్ద వెంకటాపురం పంచాయతీలో చెరువు మట్టి పనులో పనిచేసిన దానికంటే సుమారు లక్ష ఇరవై మూడు వేలు అదనంగా చెల్లించారని సామాజిక బృందం వారు తెలిపారు. ఇదే పంచాయతీలో కండెరామ్మూర్తి అనే పంచాయతీ కార్మికుని ఈజీఎస్ మాస్టర్ లు వేశారు. నడిమిగూడెం పంచాయతీలో ఆశా వర్కర్



కి ఈజీఎస్ పేమెంట్ చేశారు. అడవి రామవరం పంచాయతీలో అంగన్వాడి టీచర్ కు మాస్టర్ వేశారు. ఈ కేవైసీ లేకపోవడంతో చాలామందికి పేమెంట్ రావడం లేదని కొంతమంది అభ్యంతర వ్యక్తం చేశారు. ఆ ళ్ల పల్లి పంచాయతీ సామాజిక తనికే జరిగేటప్పుడు అధికారులకు కూలీలకు కొంత రసభాస జరిగింది. చెరువులలో పనికి కంటే ఎక్కువ పేమెంట్ చేసినట్లు సామాజిక తనిఖీ బృందం వివరించారు. దీనికి అధికారులకు కూలీలకు కొంత గొడవ జరిగింది. మల్లపల్లి పంచాయతీలో కుటుంబాల కంటే సింగిల్ జాబ్ కార్డులు ఉన్నాయని సామాజిక బృందం తెలిపింది. అనంతరం అడిషనల్ డిఆర్డిఓ మాట్లాడుతూ ఈ మండలంలో పంచాయతీ కార్యదర్శి నుండి టి ఏ వీసీ ఏపీఓ ఎంపీడీవో అందరి అధికారుల నిర్లక్ష్యం ఉందని దానివల్లనే అనాహరులకు జాబ్ కార్డులు చాలా డబ్బులు దుర్వినియోగం అయినాయని వీటన్నింటిని రికవరీతో పాటు ప్రతి అధికారికి సోకాజ్ నోటీస్ తో పాటు చర్యలు తీసుకుంటామని, ఈ నిర్లక్ష్యాన్ని డిఆర్డిఏపిడి, జిల్లా కలెక్టర్కు రిపోర్ట్ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ అధికారి అనూష, విజిలెన్స్ వింగ్ అధికారి రమణ, జూనియర్ క్వాలిటీ అధికారి అనిల్, సోషల్ ఆడిట్ ఎస్ టి ఎం జ్ఞానేందర్, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి చెన్నకేశవుడు, సోషల్ ఆడిట్ డిఆర్పిఎస్లు, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పిటిసి హనుమంతరావు, ఎంపీపీ మంజు భార్గవి, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, ఏపీవో రఘునాథ్, విసి అప్పారావు, టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పీసీసీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ ఆకస్మిక మృతి



**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నూకల రంగారావు**

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) - అజాత శత్రువు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఈ క్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ స్వర్గీయ డి శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి జరిపారన్నారు. ట్రబుల్ షూటర్ గా కాంగ్రెస్ లో నాయకులందరిని ఏక త్రాటి పై నడిపించన ఘనత ఆయనదేనని, తెలంగాణ ఏర్పడటంలో సోనియా గాంధీని ఒప్పించడంలో విశేష కృషి జరిపారని అన్నారు. వారు కోరుకున్నట్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే తనువు చాలించారని కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం కోర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి నాయక్, దొప్పలపూడి సురేష్, కొమర్రాజు విజయ్, చింతా నాగరాజు, కాల్వ భాస్కర్, జిల్లా కాంగ్రెస్ లేబర్ సెల్ అధ్యక్షులు సాదం రామకృష్ణ, ఎ స్సి సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీను, కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బిఎన్ చారి, మిరియాల కమలాకర్, రమేష్, నందిని, ఏలూరి రామారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, అరిగే గోపి, పిలక రమేష్, లక్ష్మణ్, ఎన్ఎస్యూఐ భార్గవ్, లింగ్యా నాయక్, బాబు, వీరమల్ల గణేష్, వేమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వంచనకు గురి చేస్తున్న రేవంత్ రెడ్డి

**-ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింపజేయాలని బిజెపి డిమాండ్**

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ )బిజెపి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ నివాసంలో జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు ప్రతి ఎకరానికి రైతు భరోసా పథకంలో పదిహేను వేల రూపాయలు ప్రకటించారని తెలిపారు.ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో పొందుపరచి రోజుకో ప్రకటన చేస్తూ రైతులను అయోమయంకి గురి చేస్తున్నారని విమర్శించారు.రైతుల అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేస్తుందని తెలిపారు.చేసి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వేస్తామని రైతుల ఖాతాల్లో జమ చేయ్యకుండా రైతులకు మొండిచేయి చూపిస్తుందని విమర్శించారు.రైతులకు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు ఒక్కొక్క రైతుకు రోజురోజుకు వడ్డీ పెరిగి భారం అవుతుందన్నారు.డిసెంబర్ 9వ తారీకు లోపే మాఫీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, ఆగస్టు15 లోపైన జరుగుతుందనుకుంటే రైతుల ఆశలు అడియాశలవుతున్నాయన్నారు.ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ,వెంటనే రైతులకు కొత్త వ్యవసాయ రుణాలు అందజేయాలని డిమాండ్ చేసారు.వ్యవసాయ భూములు అన్నింటికీ రైతు భరోసా కింద ఎకరానికి రూ 15వేల చొప్పున మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు అందజేయాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి రూ 15వేలు చొప్పున ఇస్తానని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు, కొత్త రేషన్ కార్డు లేన వారికి తక్షణమే రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు నున్నా రమేష్, బిజెపి మండల అధ్యక్షులు సిరిపురపు ప్రసాద్ ,బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్ ,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు ,గోపాల్ రావు, వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ సాక్ష్య అధినియ చట్టంపై అవగాహన సదస్సు

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - జూలై 1 నుండి అమలు కానున్న కొత్త న్యాయ చట్టాలలో ఒకటైన భారతీయ సాక్ష్య అధినీయ చట్టం 2023( రద్దయిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 ) జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కొత్తగూడెం న్యాయవాదులకు శనివారం అవగాహన కల్పించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ శనివారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చట్టాలలో ఒకటైన భారతీయ సాక్ష అధినియ చట్టం 2023 పై పాత చట్టంలోని, కొత్త చట్టంలోని సెక్షన్లవారీగా న్యాయవాదులకు విశధీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజులలో నిర్వహిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. ఈ సదస్సుకు న్యాయవాది మారపాక రమేష్ వందన సమర్పణ చేయగా, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో ప్రతిభ కనబరిచిన పాల్వంచ శ్రీ చైతన్య విద్యార్థులు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య విద్యార్థులు నాసా స్పెస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2024 లో అద్భుత ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలియజేసారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు షీల్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమములో ఏజీఎం జయప్రకాశ్, కో ఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ మధు, సి ఇంచార్జ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ స్వర్ణలత, ప్రి ప్రైమరీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.

# పాల్వంచ మున్సిపాలిటీలో చికెన్ మటన్ దుకాణాల వేస్టేజ్ వేలంపాట





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ మున్సిపాలిటీలో చికెన్ మటన్ దుకాణాల వేస్టేజ్ వేలంపాటను శనివారం మున్సిపల్ అధికారులు నిర్వహించారు.నలుగురు వేలంపాటకు పోటీ పడగా సరైన పత్రాలు సమర్పించకపోవడంతో ఇద్దరిని మున్సిపల్ అధికారులు రిజెక్ట్ చేసారు.పాల్గొన్న ఇద్దరు పోట పోటీపడి అత్యధికంగ రూ 23 లక్షల 5వేలకు ఆంధ్రప్రదేశ్ కైకలూరుకు చెందిన ఏ ఆర్ ఫిష్ ప్రొడక్షన్స్ ఘంటసాల చందు దక్కించుకున్నారు.

# పోలీస్ అధికారిని అనే అహంకారంతో ఆదివాసి భూములలో ఆక్రమణ



**– అధికారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి**

కరకగూడెం, సూర్య. (మేజర్‌న్యూస్) – ఆదివాసుల భూములను ఆక్రమణ చేస్తున్న పోలీస్ అధికారి బింగి జ్యోతిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని తుడుందెబ్బ, జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. కరకగూడెం మండలం చంద భారతి చిరుమల్ల కరకగూడెం మండలంలో ఎస్టి (కోయ) తెగకు చెందిన సర్వే నెంబర్ 121. విస్తీర్ణం. ఎకరాలు 2.14 గుంటల భూమిని గిరిజనేతర సామాజిక వర్గానికి చెందిన బింగి జ్యోతి కారకగూడెం ప్రభుత్వభూమిని అక్రమంగా పట్టా చేయుంచుకున్నారన్నారు. .1/70 చట్టానికి విరోధంగా ప్రభుత్వ భూమి అక్రమంగా పట్టా చేయించుకొని గిరిజనులకు గిరిజన ఇతరులకు అమ్మకాలు చేస్తూ అమ్మిన భూమిని మళ్లీ కైవసం చేసుకొనుటకు పోలీస్ డిపార్ట్మెంట్లో అధికారిగా పనిచేస్తున్నానని అహంకారంతో గిరిజనుల భూమిని రోడ్డుని దున్ని అధికారులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. భూమిని కబ్జా చేయడం దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ హైకోర్టును తప్పుదారి పట్టించి రెవెన్యూ అధికారులను పై నోటీసులు పంపిస్తూ చట్టానికి విరుద్ధంగా పట్టా చేయించుకొని, ఆదివాసుల భూములను ఆక్రమణ చేస్తున్న పోలీస్ అధికారి బింగి జ్యోతిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా బంజరాయి భూమిని అక్రమంగా బింగి వెంకటేశ్వర్లు కుమారుడు భార్య బింగి జ్యోతి పేరున అక్రమంగా పట్టా చేయించుకున్నాడు గిరిజనుల భూమిని ఆక్రమించుకున్నాడన్నారు. ఈ అక్రమణం ఖండించిన జిల్లా నాయకులు పొడుగు శ్రీనాథ్, వట్టం ఉపేందర్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, మన్యసేమ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, గోండ్వానా సంక్షేమ అధ్యక్షుడు వాసం రాజు, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తుడుందెబ్బ జాతి అధ్యక్షులు ముక్తి రాజు, చంద మహేష్, వట్టం జనార్ధన్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు ములుగు, తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టం జనార్ధన్, వజ్జా నరసింహారావు, గొగ్గలి రామకృష్ణ, కొమరం శ్రీను, చందా నాగేశ్వరరావు, ఈసం స్వామి, నల్లబోయిన లక్ష్మణరావు, పడిగ నారాయణ, మడ శంకర్, కొమరం సైదులు, సుతారి ఎంకన్న, కనితి ప్రవీణ్, వజ్జా శ్రీను, కొమరం సుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్షా సమావేశం





కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – పోలీస్ అధికారులతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారంసమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని మీటింగ్ హాల్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 నుండి 2020 వరకు పెండింగ్ లో ఉన్న కేసుల వారంట్లు త్వరితగతిన అమలుపరచాలని లేనిచో జామీనుదారులకు నోటీసులు ఇచ్చి పిలిపించాలని ఆదేశించారు. త్వరలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఎస్సీ ఎస్టీ కోర్టు రాబోతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంగా మెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ గొల్లపూడి భానుమతి న్యాయమూర్తులు బత్తుల రామారావు, కె.సాయి శ్రీ, వి.శివ నాయక్, డి.సి.ఆర్.బి.డిఎస్పీలు ఎన్. మల్లయ్య స్వామి,అర్ సతీష్ కుమార్, పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్, పి.వి.డి. లక్ష్మి, ఏపీపీలు ఎన్. లావణ్య,విశ్వశాంతి, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సూపరి%శీ%టెండెంట్ కరంచంద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ టి రమేష్ బాబు, అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్, లైజాన్ ఆఫీసర్లు, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, భద్రాచలం జైలరు, ఇల్లందు జైలరు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టీవీని దొంగిలించిన వ్యక్తికి జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఎల్ఈడి టీవీని దొంగిలించిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి (ఫుల్ అడిషనల్ చార్జ్ మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్) బత్తుల రామారావు శనివారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం రామ టాకీస్ ఏరియాకు చెందిన రాజు ఫిబ్రవరి–19 న ఉదయం రామవరం వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసరికి తన ఇంటి తలుపులు తీసి ఉండి సామానులు చిందరవందరగా పడి ఉన్నవని, గోడకు ఉన్న" ఎల్ఈడి టీవీ 32" కనిపించలేదని దాని విలువ రూ.15 వేల ఉండునని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై జి.విజయ కేసు నమోదు చేసుకుని, తన దర్యాప్తులో చుంచుపల్లి మండలం పెనుబెల్లికి చెందిన ఎనుముల సాంబశివరావు వద్ద రికవరీ చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్ట్‌లో ఏనుముల సాంబశివరావు నేరము అంగీకరించాడు. జడ్జి ఎనుముల సాంబశివరావుకు 5 నెలల జైలు శిక్ష, రూ.200 ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం.కర్ణాకర్, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి ఏ.నరసింహారావు సహకరించారు.



## విద్యుత్ ఘాతంతో గేదె మృతి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యుత్ షాక్కు గురై గేదె మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని రింగు చిట్టయ్య పాడి గేదె శనివారం ఉదయం మేతకు వెళుతున్న క్రమంలో ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం ఎర్త్ వైర్ ఫెయిల్ అయ్యి షాక్ తగడంతో గేదె మృతి చెందింది. గేదె యజమాని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి విద్యుత్ శాఖ అధికారులు వెళ్లి పరిశీలించగా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి సింగిల్ ట్రాన్స్ఫారం ఎర్త్ ఫెయిల్ అయి గేదెకి తగిలి ఉండొచ్చని తెలిపారు. గేదె విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని గేదె యజమాని డిమాండ్ చేశారు.

## పదవీ విరమణ పొందిన మున్సిపల్ కార్మికురాలు మర్రి లక్ష్మీ

**– ఘనంగా సన్మానించిన మున్సిపాలిటి పాలకవర్గం**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పర్మినెంట్ కార్మికురాలుగా 35 సం॥లుగా సేవలందిస్తు మర్రి లక్ష్మి శనివారం రిటైర్మెంట్ పొందారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషర్ శేషాంజన్ స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, 8వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్యాలు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మర్రి లక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సన్మాన గ్రహీత మర్రి లక్ష్మికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటిసి జిల్లా అధ్యక్షులు సాబీర్‌పాషలు ఫోన్లో శుభాకాంక్షలు తెలియచేశారు. శేష జీవితం ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మున్సిపల్ వర్కర్స్, యూనియన్ నాయకులు ముత్తమ, పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు వేతనాలు చెల్లించాలి

భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్) – భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు కి గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు కలసి మార్చి నుండి వేతనాలు రావడం లేదని పలు సమస్యలపై జిల్లా జిల్లా అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ విన్నవించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్థిక శాఖ మంత్రి,రాష్ట్ర ముఖ్యమంత్రి వారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఐటిడిఐ ఇన్చార్జ రాజేష్, రాష్ట్ర నాయకులు రమేష్, రూప్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణికి బొగ్గు బావులు వచ్చే విధంగా ఒత్తిడి చేయాలి

**- సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**
**- సింగరేణి సీఎండికి సిఐటియు యూనియన్ వినతి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కేంద్ర ప్రభుత్వం ఈనెల 21న దేశవ్యాప్తంగా 61 బొగ్గు బావులను వేల వేస్తూ ప్రక్రియ ప్రారంభించింది. ఇందులో సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా వేలంలో పెట్టారు. దీనికి నిరసనగా కార్మికులు పోరాడుతున్నారు. కేంద్రం సింగరేణికి శ్రావణపల్లి బ్లాక్ కేటాయించే విధంగా ఒత్తిడి తీసుకొని రావాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ మినరల్ అండ్ మైన్స్ డెవలమ్మెంట్ రెగ్యులేషన్ చట్టంలో సెక్షన్ 17 ఏ ప్రకారం కేంద్రం బొగ్గు బావులను రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించడానికి అవకాశం ఉందని, కాబట్టి ఒత్తిడి చేయాలని కోరారు. రానున్న 10 సంIIల్లో సగం సింగరేణి బొగ్గు బావులు మూతపడి పరిస్థితి ఉందని, కొత్త బావులు సాధించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి ప్రతి సంII లుగా 8000 కోట్లు వివిధ రూపల్లో చెల్లిస్తుందని తెలిపారు. ఇలాంటి సంస్థను ప్రైవేట్ వారి చేతుల్లో పెట్టారదని, అలాగే సింగరేణికి జేన్-కో, ట్రాన్స్-కో దగ్గర 30,000 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని, వాటిని వసులు చేయాలని కోరారు. స్పందించిన సీఎండీ బలరాం మాట్లాడుతూ..కేంద్ర గనుల శాఖ మంత్రికి బొగ్గు బావులు కేటాయించాలని ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశామన్నారు. గతంలో బొగ్గు బ్లాకులను ప్రైవేట్ వారికి ఇవ్వడం వలన నష్టపోయమన్నారు. 1/70 యాక్ట్ లో ఉన్న కోయగూడెం ఓసి త్రీ బ్లాకు ని ప్రైవేట్ వారికి ఇవ్వడం చట్ట ప్రకారం వ్యతిరేకమని, దీనినీ సింగరేణికే కేటాయించాలని, సత్తుపల్లి-3 బ్లాకు సింగరేణి కి సంబంధించిన 1అండ్ 3 కి మధ్యన ఉందని, ప్రైవేటు వారికి కేటాయించిన దానికి ఓర్వార్టెంట్ పోయేటానికి స్థలం లేనందున ప్రైవేటు వాళ్ళు తీసే అవకాశం లేదని, కాబట్టి దీనిని కూడా సింగరానికే కేటాయించాలని, టెండర్ల లో సింగరేణి పాల్గొనవద్దని తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాగులు మొత్తం సింగరేణి కేటాయించాలని ఆశిస్తున్నామన్నారు. సింగరేణికి కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను కేటాయించేవరకు అన్ని సంఘాలు కలిసి పోరాడతామని సీఐటీయూ యూనియన్ నాయకులు వివరించారు. అలాగే డిపెండెంట్ల వయసు 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడంలో ఇచ్చిన సర్కులర్లో విజిలెన్సు కేసుల అడ్డంకి తొలగించాలని, మారుపేర్ల విషయంలో అన్ని యూనియన్లు కలిసి అగ్రిమెంటు చేసిన దానిని వెంటనే అమలు కోసం సర్కులర్ విడుదల చేయాలని యూనియన్ నాయకులు కోరారు. దీని పై సిఎండి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, సింగరేణి యూనియన్ నాయకులు బాలాజి, రాములు, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**- టిజెఎస్ అధ్యక్షులు ప్రొII కోదండరామ్ ఆధ్వర్యంలో సిఎండికి వినతి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణిలో పనిచేయుచున్న 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ సహాయంతో సి అండ్ ఎండి ఎన్.బలరాంని కోరారు. ఈ మేరకు శనివారరం హైదరాబాదులోని సింగరేణి భవన్లో సిఎండికి వారి చాంబర్లో కలిసి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు 22 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. 18 రోజుల స్ట్రైక్ చేసినప్పుడు ప్రభుత్వం వారు 22 జీవో ఇస్తే దాని ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులవేతనాలు చెల్లిస్తామని సింగరేణి యాజమాన్యం అగ్రిమెంట్ పైన సంతకాలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ సింగరేణి ఉత్పత్తిలో 60 శాతం బొగ్గు ఉత్పత్తిలో శ్రమ పడుతున్నారనిఅయినను శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదని వారికి అన్యాయం జరుగుతుందని వారి దృష్టికి కోదండ రాము తీసుకురావడం జరిగింది. సిఎండి వారి మాటలకు స్పందిస్తూ కాంట్రాక్ట్ కార్మికుల పడే బాధలు వారు పొందే వేతనాలు నాకు తెలుసని వారి కోసమే ఆలోచిస్తున్నామని ఈ విషయమై నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి మేము నోటు పెడతామని వారికితగిన న్యాయం చేస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామనాథం తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి రాచూరి శంకర్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గూడెల్లి యాకయ్య, డ్రైవర్ల విభాగం నుండి భాష బోయిన రవి పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా జీకె ఓసిపిలో ముగ్గురు ఉద్యోగుల పదవీవిరమణ

**- ఘనంగా సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీ.కే, ఓ.సి.పిలో పదవి విరమణ పొందిన ముగ్గురు(3) ఉద్యోగులు, ఎస్.హరినాథ్, మోటార్ మెకానిక్, వి.లింగమూర్తి ఈ.పి ఆపరేటర్, జంజర్ల కృష్ణమూర్తి (జె.కె) బంకర్ చైన్ మజ్దూర్‌లను శనివారం ఘనంగా సన్మానించారు. జీ.కే ఓ.సి.పి, మేనేజర్ మధుకర్ ఆధ్వర్యంలో పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన, గోపికుమార్ సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, శ్రీధర్ ప్రాజెక్ట్ ఇంజనీర్, సేఫ్టీ అధికారి రాందాస్, ఎస్.ఎస్.ఓ వంగల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుదీర్ఘ పదవి కాలం పూర్తి చేసి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా వారికి అష్టైశ్వర్యాలు కలగాలని, ఆరోగ్యంతో ఎల్లవేళలా కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపే విధంగా చూడాలని ఆకాంక్షించారు. ఏ అవసరం వచ్చినా ఐఎన్టియుసి వీరికి అందుబాటులో ఉంటుందని, వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి గోపు కుమారస్వామి, బ్రాంచ్ కమిటీ మెంబర్ విప్లవ రెడ్డి, పోశం శ్రీనివాస్, భరత్, వసంత్, శేఖర్, జీదుల రాజేశ్వరరావు, రామారావు, రాజేంద్రప్రసాద్, శేఖర్ రెడ్డి, రాజశేఖర్, ఎం రాజేశ్వరరావు, కోళ్ల రమేష్, కనకం కుమార్,ఇతర యూనియన్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతి పరులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగి పోగుత సత్యనారాయణకు ఘన సన్మానం

**- శుభాకాంక్షలు తెలిపిన జిఎం శాలెంరాజు, టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ కూసన**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణజ డిప్యూటి సూపరింటెండెంట్‌గా పనిచేసిన పోగుల సత్యనారాయణ- లత దంపతులను జిఎం శాలెంరాజు, టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం రుద్రంపూర్ ఆర్‌సిఓఎ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం మాట్లాడుతూ సత్యనారాయణ బదిలీ ఫిల్లర్ నుండి అంచెలు అంచెలుగా ఎదుగుతూ డిప్యూటి సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ కావటం గర్వించదగ్గ విషయమన్నారు. 37 సంవత్సరాల తన సుదీర్ఘ సర్వీస్‌లో ఎంతో నిజాయితీగా క్రమశిక్షణతో, కంపనీ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ సింగరేణికి సేవలు అందించారన్నారు. విశ్రాంత జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ, బాబు క్యాంప్ ఎంపీటీసీ కుసనా వీరభద్రం మాట్లాడుతూ సత్యనారాయణ సేవలు కొనియాడారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమస్యలకు చక్కటి పరిష్కారం చూపించేవారు, తనతోటి ఉద్యోగస్తులకు మార్గదర్శముగా వుండేవారు. శేష జీవితాన్ని ఆనందముగా సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో డిజిఎంలు అనిల్‌కుమార్, శివ కేశవులు, డిప్యూటి పిఎం మురళీ, ఎస్ఎస్ఓ వెంగల శ్రీనివాస్, హమీద్, గోనే రవి, నాగరాజు, సత్యనారాయణ, జయరాజు, అమెరిసెట్టి నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన డిప్యూటి సూపరింటెండెంట్



– సన్మానం చేసిన జిఎం షాలెంరాజు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం జిఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు పోగుల సత్యనారాయణ, డిప్యూటీ సూపర్డెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ నందు 37 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారిని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేంరాజు, శాలువా, మెమొంటో, స్వీట్ బాక్స్‌లతో ఘనంగా సన్మానించారు. నంతరం కొత్తగూడెం జిఎం ఆఫీస్‌లోని అధికారులు, ఉద్యోగులు అందరూ సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ పోగుల సత్యనారాయణ, డిప్యూటీ సూపర్డెంట్‌గా కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడారు. సత్యనారాయణ 1987 సంవత్సరంలో బదిలీ కోల్ పిల్లర్‌గా వారి యొక్క ఉద్యోగాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి డిప్యూటీ సూపర్డెంట్ గా పదవి విరమణ పొందుతున్నారని తెలియజేశారు. వారు కొత్తగూడెం ఏరియా జీతభత్యాలు, ఇంక్రిమెంట్ బేసిక్స్ అప్డేషన్స్, ఇతర పేషెంట్ పనులను త్వరితగతిన ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తిచేసి వారికి ఎటువంటి సందేహాలను వ్యక్తపరిచినట్లయితే వాటిని నివృత్తి చేసేవారన్నారు. వారికి పనిపై ఉన్న నిబద్ధత తెలియజేస్తున్నాయి. వారికి కేటాయించిన పనిని టైం అంటున్న చూడకుండా పూర్తి చేసేవారన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, ఏజీఎం (ఈఎం) వి.దుర్గాప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) కే.హన సుమలత, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జై గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (సర్వే) ఎస్. సదానందం, డీజీఎం (ఐడి ) ఎన్. యోహాన్, డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి.మాధవ్, ఐటీ మేనేజర్ కె.శేషశ్రీ, జిఎం ఆఫీస్ ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ సిహెచ్.సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ సౌజన్య, ఇతర అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న జిఎం

– ఘనంగా సన్మానించిన డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వివిధ ఏరియాలో వివిధ హోదాలలో పని చేసి ప్రస్తుతము కార్పొరేట్ పరిధిలోని ఈ అండ్ ఎం డిపార్ట్మెంట్‌లో జిఎంగా పనిచేస్తూ ఈ నెల 30 న పదవీ విరమణ పొందుతున్న సిహెచ్‌పిఎస్ సిహెచ్.నవీన్ కుమార్‌ని డైరక్టర్(పిపి) జి.వేంకటేశ్వరరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పలు పదవుల్లో తను క్రమశిక్షణతో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, సిహెచ్.నవీన్ కుమార్ ఈఅండ్ఎం, పర్చేస్, సిహెచ్‌పి విభాగానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జిఎం(ఐపిఎం)ఏ.రవికుమార్, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం( ఎస్‌ఓటు జిఎం ఆపరేషన్స్) ఎన్.వేంకటేశ్వర రావు, జిఎం(ట్రాన్స్పోర్ట్) జగన్మోహన్‌రావు, జిఎం(సెక్యూరిటీ)/జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి బిఆర్ ధీక్షితులు, జిఎం(కాంట్రాక్ట్ మేనేజ్మెంట్) మోహన్‌రెడ్డి, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(ఎఫ్ఏ) ఎం.సుబ్బారావు, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయిబాబు, జిఎం(ఎన్విరాన్మెంట్) జేవిఎల్ గణపతి, జిఎం(ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాసరావు, జిఎం(ఈఎం) ఎస్.వి.రామమూర్తి, జిఎం(సర్వే) ఎండి.జైనులబద్దీన్ లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లో అవకతవకలు

-సామాజిక తనిఖీలో వెలుగు చూసిన నిజాలు
-ఈజీఎస్ పనులపై కొరవైన అధికారులు పర్యవేక్షణ
-ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్లకు మస్టర్లు





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలో జరిగిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనఖీ ప్రజా వేదిక నిర్వహించారు. దీనిలో భాగంగా సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీలు పలు నిజాలు బయటపడ్డాయి. అన్ని పంచాయతీలలో కార్యదర్శులు రోజు గారి దివాస్ ప్రతి నెల చివరి వారంలో నిర్వహించాలి కానీ ఎవరు నిర్వహించడం లేదని కొందరు కార్యదర్శులకు దీనిపై అవగాహన లేదని ఒప్పుకున్నారు. పని జరిగే ప్రదేశంలో మూడు రకాల ఫోటోలు తీయాలి కానీ ఒక రకం ఫోటో మాత్రమే తీస్తున్నారు. రోలు కాల్ చేయడం లేదు . చాలా రకాల పనులకు నేమ్ బోర్డులు లేవు. సంతకాలు లేకుండానే మస్టర్లు వేస్తున్నారు. పెద్ద వెంకటాపురం పంచాయతీలో చెరువు మట్టి పనులో పనిచేసిన దానికంటే సుమారు లక్ష ఇరవై మూడు వేలు అదనంగా చెల్లించారని సామాజిక బృందం వారు తెలిపారు. ఇదే పంచాయతీలో కండెరామ్మూర్తి అనే పంచాయతీ కార్మికుని ఈజీఎస్ మాస్టర్ లు వేశారు. నడిమిగూడెం పంచాయతీలో ఆశా వర్కర్ కి ఈజీఎస్ పేమెంట్ చేశారు. అడవి రామవరం పంచాయతీలో అంగన్వాడి టీచర్ కు మాస్టర్ వేశారు. ఈ కేవైసీ లేకపోవడంతో చాలామందికి పేమెంట్ రావడం లేదని కొంతమంది అభ్యంతర వ్యక్తం చేశారు. ఆ ళ్ల పల్లి పంచాయతీ సామాజిక తనికే జరిగేటప్పుడు అధికారులకు కూలీలకు కొంత రసభాస జరిగింది. చెరువులలో పనికి కంటే ఎక్కువ పేమెంట్ చేసినట్లు సామాజిక తనిఖీ బృందం వివరించారు. దీనికి అధికారులకు కూలీలకు కొంత గొడవ జరిగింది. మల్లపల్లి పంచాయతీలో కుటుంబాల కంటే సింగిల్ జాబ్ కార్డులు ఉన్నాయని సామాజిక బృందం తెలిపింది. అనంతరం అడిషనల్ డిఆర్డిఓ మాట్లాడుతూ ఈ మండలంలో పంచాయతీ కార్యదర్శి నుండి టి ఏ వీసీ ఏపీఓ ఎంపీడీవో అందరి అధికారుల నిర్లక్ష్యం ఉందని దానివల్లనే అనాహరులకు జాబ్ కార్డులు చాలా డబ్బులు దుర్వినియోగం అయినాయని వీటన్నింటిని రికవరీతో పాటు ప్రతి అధికారికి సోకాజ్ నోటీస్ తో పాటు చర్యలు తీసుకుంటామని, ఈ నిర్లక్ష్యాన్ని డిఆర్డిఏపిడి, జిల్లా కలెక్టర్కు రిపోర్ట్ చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ అధికారి అనూష, విజిలెన్స్ వింగ్ అధికారి రమణ, జూనియర్ క్వాలిటీ అధికారి అనిల్, సోషల్ ఆడిట్ ఎస్ టి ఎం జ్ఞానేందర్, సోషల్ ఆడిట్ ఎస్‌ఆర్పి చెన్నకేశవుడు, సోషల్ ఆడిట్ డిఆర్పిఎస్లు, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్పిటిసి హనుమంతరావు, ఎంపీపీ మంజు భార్గవి, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, ఏపీవో రఘునాథ్, విసి అప్పారావు, టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు పట్టుబడ్డ గంజాయి ముఠా

–12 ప్యాకెట్ల నుండి 21 కేజీల గంజాయిని స్వాధీనం

పినపాక సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ తమ సిబ్బందితో ఉప్పాక క్రాస్ రోడ్ వద్దకు వెళ్లి ఒక షిఫ్ట్ డిజైర్ కార్ టి ఎస్ 26 జి 0686 లో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుండి 12 ప్యాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదుపులోకి తీసుకున్నవారిలో జాటోత్ సురేష్, జాటోత్ విజయ్, నున్నావత్ గణేష్, జాటోత్ భాస్కర్ ఉన్నారు.వీరందరినీ రేపు కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. వీరిలో మొదటి ముద్దాయి హసన్పర్తి పోలీస్ స్టేషన్, మోతుగూడెం పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. వీరు నలుగురు ఒక ముఠాగా ఏర్పడి సీలేరు నుంచి గంజాయి కొనుక్కుని నిమిత్తం కారులో వెళ్లి వీరికి ఇదివరకే పరిచయం ఉన్న అనిల్ కుమార్ , రాంబాబుల దగ్గర ఒక రెండు ప్యాకెట్లు నాలుగు కిలోల గంజాయిని అదే విధంగా వీరికి జైలులో పరిచయమైన బూర్గంపాడుకు చెందిన మునావర్ దగ్గర ఒక పది ప్యాకెట్ల గంజాయిని కొనుక్కొని వీటిని హైదరాబాదుకు చెందిన సతీష్ కి చేరవేసే నిమిత్తం భద్రాచలం అశ్వాపురం మణుగూరు మీదుగా ఏడుల బయ్యారం ఉప్పాడ క్రాస్ రోడ్ కి రాగా ఇక్కడ వీరిని పట్టుకొని కేసు రిజిస్టర్ చేయడం జరిగిందని తెలిపారు.



## శాంతి నిలయంలో పసుపులేటిసమ్మయ్య "మూడ"వ వర్థంతి



వైరా.సూర్యరూరల్ న్యూస్:ః– మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణానికి చెందిన అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ ఆఫీసర్ అమరజీవి పసుపులేటి సమ్మయ్య 3వ వర్థంతిని బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలో ఉన్న అనాధ దివ్యంగులకు పసుపులేటి సమ్మయ్య భార్య పసుపులేటి కరుణ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అమ్మనాన్నలు లేని అనాధ దివ్యాంగ చిన్నారుల మధ్య తన భర్త పసుపులేటి సమ్మయ్య వర్ధంతిని నిర్వహించిన కరుణను ప్రత్యేకంగా అభినందించారు. మన కుటుంబానికి సంబంధించిన ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలోని పిల్లల మధ్య జరుపుకోవడం వలన ఇక్కడ ఉన్న అనాథ దివ్యాంగ పిల్లలకు కూడా ప్రయోజనం కలుగుతుందని, మానవత్వంతో ప్రతి ఒక్కరు దివ్యాంగులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కరుణ, శ్రీలక్ష్మి సారిక, ప్రణవి, సమ్మయ్య కుమారులు పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి వివేక్, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలకు ఘన సన్మానం



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

పట్టణంలోని జే.వి.ఆర్ ఓసిలో అసిస్టెంట్ ఫోర్ మెన్ గా విదులు నిర్వహిస్తున్న తుమ్మల చంద్రశేఖర్ రావు శనివారం పదవీ విరమణ చేయటంతో ఐ.ఎన్.టి.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ఆద్వర్యంలో తుమ్మల దంపతులకు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తుమ్మల చంద్రశేఖర రావు గత 37 ఏళ్ల క్రితం సంస్థలో నియామకమై అంచలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహించి, సింగరేణికి ఎనలేని సేవలంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు చెన్నకేశవరావు , కాసర్ల సమ్మయ్య , ఐవీ రెడ్డి , లింగమూర్తి , ఏవి రావు , సురేష్ , లింగమూర్తి , కలవల శ్రీనివాస్ , కిషన్ రావు కొమరయ్య , రత్నాకర్ , యాకుబ్ షరీఫ్ , కేతినేని శ్రీనివాస్ , బాలకృష్ణ , సత్యనారాయణ , కుమార్ , రాజు , రవిశంకర్ , రషీద్ , మున్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పార్క్‌ను సందర్శించిన డి.ఆర్.డి.ఓ పిడి





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిదిలోని బుగ్గపాడులో గల మెగా ఫుడ్ పార్క్ ను డి.ఆర్.డి.ఓ పిడి సన్యాసయ్య ఈ.జి.ఎస్ ఏ.పి.డి వెంకటపతిరాజుతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్బంగా ఫుడ్ పార్క్ లోని ప్రాసెసింగ్ యూనిట్లు పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఫుడ్ పార్క్ సైట్ ఇంచార్జ్ రామకృష్ణ జిల్లా సమాఖ్య ద్వారా మంజూరైన ఫ్లగ్ అండ్ ప్లే ప్రాసెస్ యూనిట్ పనిచేసే విధానం,తౌతాపురి 10మి.మి డైస్ వివరాలను తెలిపారు. పి.డి వెంట డి.పి.ఎం శ్రీనివాస్,ఏ.పి.ఎం సుబ్బారావు, సీ.సీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్ తదితరులున్నారు.

# ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమమే ధ్యేయం

### – నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా గెలిపించండి, సేవ చేసుకుంటా...

### – విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** పేద, ధనిక తేడా లేకుండా ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, నేడు ఖమ్మం వాసవి గార్డెన్ లో జరిగే ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ కౌన్సిలర్, మాజీ నగర అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావు నగర ఆర్యవైశ్యులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెనుగొండ ఉపేందర్ రావు మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఎంతోమంది పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యులు ఉన్నారని అనేక సమస్యలతో జీవనం కొనసాగిస్తున్న వారిని ఐక్యం చేసి వారి సంక్షేమాభివృద్దే ధ్యేయంగా పాటుపడుతానని అన్నారు. 2015 నుండి 17 వరకు తాను ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. అందులో 12 వేల మందికి 'కార్తీకమాస వన సమారాధన, 220 మందికి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, గాంధీ జయంతికి అన్నదాన కార్యక్రమం, పేద ఆర్యవైశ్య పిల్లలకు స్కాలర్ షిప్ లు, బూట్లు, డ్రెస్సులు, టైలు, నోటు పుస్తకాలు, బ్యాడ్జీలు, ఫ్యాడ్ లు ఉచితంగా ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. ఆదివారం జరిగే నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 2 పై ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్యులను మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేన్ మార్కెట్ కమిటీ సభ్యులు కందిబండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గోబెల్స్‌ను మించిన మోడీ

### –రాజకీయ తటస్థత మోసానికి నాంది, –ప్రజలు ప్రతిపక్షం కాకుండా పాలన

### –మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** మోడీ అబద్దాలు చెప్పడంలో గోబెల్స్ ను మించిపోయాడని భారతదేశ చరిత్రలో ఏ ప్రధాని చెప్పనన్ని అబద్దాలు చెప్పి ఆయన రికార్డును సొంతం చేసుకున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. అతి తక్కువ మెజార్టీతో గెలిచిన ప్రధాన మంత్రిగా కూడా ఆయన అపకీర్తిని మూటకట్టుకున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో భాగంగా శనివారం జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ, మోడీ గ్యారెంటీ కాదని ఆయన మాటల్లో వాస్తవికత లేకపోవడం వల్లే బిజెపి 305 స్థానాల నుండి 240 స్థానాలకు పడిపోయి చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా –అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు బీహార్ లో నితీష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు పై ఆధారపడి పాలన సాగించాల్సి వచ్చిందన్నారు. రూ.16 లక్షల కోట్లు ఎగవేతకు మోడీ విధానాలే కారణమని ఎగవేత దారుల్లో ఒక్కరు మినహా మిగిలిన వారంతా గుజరాతీయులేనని గతంలో రూ.2.50 లక్షల కోట్లు –ఎగవేతకు గురైతే మోడీ పదేళ్ల కాలంలో రూ.16 లక్షల కోట్లకు ఎగవేత సొమ్ము చేరిందని నారాయణ తెలిపారు. సెక్యూలరిజాన్ని, మతాన్ని వదలకుండా –విమర్శించిన మోడీకి ఆశించిన ఫలితం దక్కలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బలమైన ప్రతిపక్షం కలిగిన ప్రభుత్వం ఏర్పడిందని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చారని ఇప్పుడు దానిని సవరించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. బిజెపి సవరించిన కార్మిక చట్టాలను అమలు చేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదని నారాయణ హెచ్చరించారు. రాజకీయ పార్టీలు తటస్థ వైఖరిని అవలంభిస్తున్నాయని ఇది సరైంది కాదని తటస్థ వైఖరి ఎవరినో ఒకరిని మోసం చేయడానికేనని నారాయణ తెలిపారు. స్పష్టమైన వైఖరిని అవలంభించిన రాజకీయ పార్టీలకు ప్రజలు పట్టం కట్టారని దోబుచులాడిన వారిని ఓడించారన్నారు. బిజెపికి మద్దతు అంటూనే స్వతంత్రతను ప్రకటించిన వైసిపిని ఓడించారని గెలిచిన చంద్రబాబుది బిజెపి –విషయంలో సరైన వైఖరి కాదన్నారు. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ మధ్యనే ప్రధాన పోటీ నెలకొందని బిజెపికి వ్యతిరేకంగా నిలబడే కమ్యూనిస్టులను ఓడించాలని కాంగ్రెస్ చూడటం సరైంది కాదన్నారు. తెలంగాణాలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాంగ్రెస్లో చేర్చుకోవడం పై నారాయణ స్పందిస్తూ ప్రజాప్రతినిధులను చేర్చుకున్నంత మాత్రాన విపక్షం లేకుండాపోదని ప్రజలే విపక్షమవుతారన్న వాస్తవాన్ని చరిత్ర చెబుతుందన్నారు. కేసిఆర్, చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి వారు విపక్ష సభ్యులను చేర్చుకుంటే ప్రతిపక్షం ఉండదని భావించారని కాని ప్రజలే విపక్షమై పనిచేసి విపక్షాలను గెలిపించారని ఆయన తెలిపారు. కేసిఆర్ పాలనలో ప్రతిపక్ష సభ్యులే లేకపోయినా ప్రజలు గెలిపించలేదా అని నారాయణ ప్రశ్నించారు. ఏ పార్టీ నుంచి గెలిచారో వారు పార్టీ మారే ముందు పదవికి –రాజీనామా చేయాలని చేసిన తర్వాతే రాజకీయ మార్పు జరగాలని నారాయణ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పనులే కాంగ్రెస్ చేస్తుందని ఇది బిజెపికి పరోక్షంగా –ఊతమిచ్చినట్లేనని నారాయణ తెలిపారు. బిజెపి నాలుగు నుంచి ఎనిమిది సీట్లు గెలవడం పై కాంగ్రెస్ ఆలోచన చేయాలని బిజెపి బలపడడానికి ఎట్టి పరిస్థితుల్లో "అవకాశం ఇవ్వరాదని నారాయణ తెలిపారు. రాష్ట్ర సమితి సమావేశాల్లో పార్టీ కార్యక్రమాలను చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి –వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కె సాబీర్పాషా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కే. జానిమియా పాల్గొన్నారు.

# బీరవల్లి పుల్లయ్య సేవలు ఆదర్శనీయం

## - ఆశయ సాధన కోసం చేసే పోరాటాలే నివాళి

## - పుల్లయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న మాచర్ల భారతి







**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 29 :** కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యలు పరిష్కారం కోసం చేసే పోరాటాల ద్వారా సాధించిన రాయితీలే నేడు ప్రభుత్వాల అమలు చేస్తున్నయని బీరవల్లి పుల్లయ్య సంస్మరణ సభలో వక్తలు కొనియాడారు. మండల పరిధిలోని ఎర్ర బోయినపల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు బీరవల్లి పుల్లయ్య ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.అందులో బాగంగా శనివారం సిపిఎం పార్టీ గ్రామ , మండల శాఖ, ఆధ్వర్యంలో సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు చలమల విఠల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, కట్యూరు వెంకటేశ్వరరావు, కల్లూరు మండల పరిషత్ అధ్యక్షులు బీరవల్లి రఘు, బీరవల్లి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ, సిపిఎం పార్టీ గ్రామంలో బలోపేతం చేయటానికి ఎనలేని కృషి చేసి బీరవల్లి పుల్లయ్య మన అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. గ్రామంలో పార్టీ సంక్షోభంలో ఉంటే ముందుకు వచ్చి పనికి వ్యక్తులు కాదు ముఖ్యం పార్టీ అని నేను ముందు ఉంటా మా వెనక మీరు ఉండండి అంటూ, పార్టీ కార్యకర్తలను నడిపించిన వ్యక్తి పుల్లయ్య అని అన్నారు. పార్టీ ఏ కార్యక్రమానికి పిలిపిచ్చిన తాను తనతో పాటు ఉన్న కార్యకర్తలను కార్యక్రమంలో పాల్గొనేలా చేసిన వ్యక్తి అన్నారు. పశ్చిమ బెంగాల్లో జ్యోతిబాసు ముఖ్యమంత్రి గా 30 సంవత్సరాలు పాటుపాలన చేస్తే, బీరవల్లి పుల్లయ్య గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా 30 సంవత్సరాల పాటు కొనసాగారని అన్నారు. అది కూడా ప్రతిసారి ఎన్నికల్లో గెలవటమేననీ ఆవార్డులో చేసిన సేవలు ఇందుకు నిదర్శనం అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చార్జీలు తగ్గించాలని చేపట్టిన ఉద్యమంలో ఐదుగురు పార్టీ కార్యకర్తలు ప్రాణాలు పణంగా పెట్టడంతో నేటి వరకు ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచడానికి వెనకాడుతున్నాయని. ముదిగొండలో జరిగిన ఇళ్ల స్థలాల భూ పోరాటం ఏడుగురు పార్టీ నాయకులు కార్యకర్తలు మృతి చెందారని, ఇలా సిపిఎం పార్టీ ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేయటం వాటిని పరిష్కరించటమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందన్నారు. పేద ప్రజలకు ఎప్పుడు అండగా నిలబడే సిపిఎం పార్టీలో పనిచేసి కడవరకు జీవించటమే బీరవల్లి పుల్లయ్య ధన్యజీవిగా మిగిలారన్నారు. ఆయన భౌతికకాయం పై పార్టీ జెండాను కప్పి వందలాది కార్యకర్తలు నడుమ అంతమయాత్ర జరగటం అది సిపిఎం పార్టీలో పని చేసిన వ్యక్తులకే దక్కుతుందని అన్నారు. తొలుత పుల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుపల్లి సిపిఎం మండల కార్యదర్శి తిరుపతిరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దోమతోట్టి పుల్లయ్య, ముదిగొండ అంజయ్య, బట్టు నరసింహారావు, సోమభత్తిని కృష్ణ, నాయుడు చంద్రావు, గంపల శ్రీనివాసరావు, బీరవల్లి పుల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలలో

## -మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## -సంఘం అభివృద్ధికి పాటుపడిండి, - అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఖమ్మం నగర ఆర్యవైశ్యమహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్



**సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఖమ్మం నగర ఆర్యవైశ్యమహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ ను నేడు వాసవి గార్డెన్ లో జరిగే ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒక ప్రకటన లో కోరారు . తను 2017 సంవత్సరం నుండి 2021 వరకు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలందించాడని తరువాత 2022 సంవత్సరంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన గోళ్ళ రాధాకృష్ణమూర్తి తన సేవలను గుర్తించి ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించాడని వారి ఆధ్వర్యంలో మా పాలకవర్గం , కార్యవర్గం వినూత్నంగా ఆలోచన చేసి సేవా కార్యక్రమాలు నడుపుతున్నారని తెలియపరిచారు . తమ పదవీ కాలంలో ముఖ్యంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘాన్ని ఖమ్మం నగర ఆర్యవైశ్యులకు దగ్గర చేసి వారందరి కృషితో సమాజంలో ఆర్యవైశ్య సంఘానికి గుర్తింపు తెచ్చే విధంగా చేశారని అన్నారు . ఖమ్మం ఆర్యవైశ్య దాతల సహకారంతో వారి పుట్టిన రోజు, పెండ్లి రోజుల సందర్భంగా పేద ఆర్యవైశ్యులకు నిత్యావసర సరుకులు మరియు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్లను అందించి దేశంలో ఏ ఆర్యవైశ్య ఆర్గనైజేషన్లలో కూడా జరుగనటువంటి రీతిలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు . ఆర్యవైశ్య ధాతల సహకారంతో 2022 మరియు 2023లో 10వ తరగతి , ఇంటర్మీడియట్ ప్రథమ , ద్వితీయ సంవత్సరాలలో మెరిట్లో ఉత్తీర్ణులైన ఆర్యవైశ్య విద్యార్థులకు మెమొంటోలను , ప్రోత్సాహక ఆర్థిక సహాయాన్ని అందించడం . అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు . ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులకు సుమారు 20 మందికి రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్య పదవులు ఇచ్చినారని చెప్పడానికి గర్వపడుతున్నాము అని అన్నారు . అధ్యక్షునిగా ఒక్కసారి అవకాశం ఇస్తే పేద , ధనిక తేడా లేకుండా ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యులందరును కలుపుకొని పోయి సంఘాన్ని మరింతగా బలోపేతం చేస్తానని అన్నారు

# క్రిష్టియన్ మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఖండించండి

## - అలవాల ,పింగళి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

దేశంలో క్రిష్టియన్ మైనారిటీలపై దాడులు ఎక్కువయ్యాయని ప్రతి ఒక్కరు దాడులను ఖండించాలని పిలుపినిచ్చారు నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ లోని జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు అలవాల కరుణాకర్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ,రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు పింగళి సామ్యూల్.ఎన్.సి.సి సత్తుపల్లి మండల సేవకుల సమావేశం పట్టణంలోని ఎన్.టీ.ఆర్ నగర్ ప్రార్థనా మందిరములో మండల అధ్యక్షులు రవి కిరణ్ పాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అలవాల కరుణాకర్, పింగిలి సామేల్ లు ముఖ్య అతిదిలుగా హాజరై మాట్లాడుతూ దేశంలో క్రిస్టియన్ మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని ద్వజమెత్తారు. ఈ సమయంలో క్రిస్టియన్స్ ఐక్యంగా ఉండి పోరాడలన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న రేజర్లకు చెందిన పొదిలి ప్రసాద్ ,తోగ్గూడెం రాహేలమ్మ లకు రూ. 5 వేల చొప్పున,రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్. శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వర ప్రసాద్, ఎన్. యాకోబు, వాళ్ళ విజయ్ కుమార్, కె. దేవసహాయం, హెచ్. యేసుపాదం, తల్లాడ మండల అధ్యక్షులు ఇసనేపల్లి శ్రీనివాసరావు, కల్లూరు మండల అధ్యక్షులు యోబు, పెనుబల్లి మండల అధ్యక్షులు బి. వర ప్రసాద్, వేంసూరు మండల అధ్యక్షులు పి. పాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎం.ఎల్.ఏ కి కృతజ్ఞతలు**

సత్తుపల్లి లో క్రిష్టియన్ భవన్ మంజూరు చేసిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలియజేసి, ఎం.ఎల్.ఏ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# రమేష్ రాథోడ్ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

**సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన అకాల మృతికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీల్లో ఉన్నప్పుడు ఆయనతో కలిసి పని చేసిన సందర్భాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకొని బాధ పడ్డారు.రమేష్ తెలంగాణా ఉద్యమంలో కూడా పని చేసిన సందర్భాన్ని మననం చేసుకున్నారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు నామ నాగేశ్వరరావు

# ధర్మపురి శ్రీనివాస్ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం

**సూర్య మేజర్ న్యూస్**



మాజీ మంత్రి,మాజీ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్ మృతికి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. మంత్రిగా, ఎంపీగా ఉమ్మడి రాష్ట్రానికి, తెలంగాణకు ఆయన విశేష సేవలందించారని తన సంతాప సందేశంలో నామ పేర్కొన్నారు. శ్రీనివాస్ మృతి వార్త తెలిసిన వెంటనే ఆయన కుమారుడు, లోక్ సభ సభ్యులు అరవింద్ కు ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ చేసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం కల్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయనతో ఉన్న పరిచయాలు, గత స్మృతులను ఈ సందర్భంగా గుర్తు చేసుకొని బాధ పడ్డారు. సామాన్య కార్యకర్త నుంచి ఉన్నత స్థాయి వరకు అంచలంచెలుగా రాజకీయంగా ఎదిగి, ఎన్నో ఉన్నత పదవులను నిర్వహించారని నామ అన్నారు.

# 10 ట్రాన్స్ ఫార్మర్లు కాలి...20 రోజులు... అయినా

**-నార్లు పోసుకుని ఎదురుచూస్తున్న రైతులు**
**-చెరువుమాధారం లో రైతుల నిరసన సబ్స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరిక**
**-కరెంట్ ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటాం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం... రైతులకు శాపంగా మారింది... గ్రామంలో 10 ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి 20 రోజులు దాటినా పట్టించుకోవటం లేదని రైతులు అగ్రహంతో నిరసన కు దిగారు. బాధిత రైతుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని చెరువుమాధారం లోని రైతులు వ్యవసాయం కు విద్యుత్ సరఫరా కాక నార్లు మడులు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన కల్లెం కృష్ణారెడ్డి,పొలిశెట్టి శేఖర్.ఈవూరి శ్రీనివాసరెడ్డి,కాటం వెంకటరెడ్డి,మరికంటి గోపి, పగిడిపత్తి శ్రీనివాస రావు, పెరుబోయిన సైదులు,తెల్ల గొర్ల కోటయ్య,బెల్లంకొండ లక్ష్మీనారాయణ తదితర రైతులకు చెందిన ట్రాన్స్ఫర్మలు కాలిపోయి 20 రోజులు దాటింది. వాటిని మరమ్మతులు చేయలేని విద్యుత్ శాఖ అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



శనివారం ట్రాన్స్ఫారం వద్ద రైతుల నిరసనకు దిగారు. నాకు వేసేందుకు సీజన్ ప్రారంభం కావడంతో రైతులు నారు మల్లు పోస్తున్నారు. వీటికి నీటి సరఫరా కాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం చేయాలా వద్దా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు పెట్టుబడును పెట్టి అప్పులు పాలవుతున్నామని... ఎలా అయితే తాము ఆత్మహత్యలు చేసుకోవాలని రైతులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పట్ల విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ట్రాన్స్ఫారంలో మరమ్మతులు చేయకపోతే స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ కేజ్రీవాల్ పై కక్ష సాధింపు మానుకోవాలి

**-రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పై మోడీ కక్ష సాధింపు ను మానుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్ర ంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు కేజ్రీవాల్ కు బిల్లు ఇస్తుందని,మోడీ వెంటనే సీబీఐ ని రంగంలోకి దింపారని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిక ల్లలో ఆఫ్ ను నిరోధించాలని బీజేపీ కుట్ర పన్నుతుందని అన్నారు.ఢిల్లీ లో బీజేపీ ప్రభుత్వం ను ఏర్పాటు చేయాలని మోడీ ఆరాటప డుతున్నారని అన్నారు.బీజేపీ కుట్రలో భాగంగా కేజ్రీవాల్ పై కేసులు పెడుతున్నారని ఆరోపించారు.అక్రమ అరెస్టను తీవ్రంగా బండించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ అరెస్టను ఖండించాలని డిమాండ్ చేశారు.

## రాములోరి సన్నిధికి పాదయాత్రగా బయలు దేరిన పేరువంచ గ్రామ శ్రీ రామ రక్ష బృందం సభ్యులు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 29 :**

మండల పరిధి పేరువంచ గ్రామానికి చెందిన శ్రీ రక్ష భక్త బృందం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కీసర మోహన్ రెడ్డి మదు రెడ్డి పరిమి భరత్,గోపాలరావు ల ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం లొ ఉన్నటువంటి ప్రముఖ దేవస్థానం సీతా రాముల సన్నిధికి వారు పాదయాత్ర గా పేరువంచ గ్రామం నుండి భద్రాచలం వరకు పాదయాత్ర ను వారు ప్రారంభించారు ఈ పాద యాత్రను పేరువంచ గ్రామం లో పాత రామాలయం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించినారు .ఈ పాదయాత్ర ని కీసర మోహన్ రెడ్డి, మధు రెడ్డి,భరత్ , గోపాలా రావ్ ప్రారంభించినారు అక్కడ నుండి కొత్త రామాలయం వద్ద పూజలు చేసి పంచాయతీ ఆఫీస్ మీదుగా యాదవ బజారు నందు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని అక్కడ పార్టీలకు అతీతంగా పాదయాత్ర బృదం కీ సంఘీభావం తెలియజేశారు .ఆంజనేయస్వామి గుడి నుండి పాదయాత్ర అంబేత్కర్ నగర్ మీదుగా కొర్లగూడెం శివాలయం వద్దకు చేరుకొని శివాలయం లో కొబ్బరి టెంకాలు కొట్టి అక్కడ కీసర మోహన్ రెడ్డి, పరిమి భరత్,జోనబోయిన గోపాల్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారం ముగించుకుని అక్కడ నుండి కల్లూరు నుండి వియం బంజర హైవే పైన పాదయాత్ర గా వియం బంజర చేరుకొని అక్కడ నుండి ఉప్పల చిలక, ములకల పల్లి బూర్గంపహాడ్ మీదుగా భద్రాచలం రాముని సన్నిధి కీ పాదయాత్ర సాగుతుందని,అక్కడ మొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణం ఉంటుందని భక్త బృందం తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి, కీసర మధుసూదన్ రెడ్డి, పరిమి భరత్, జోనబోయిన గోపాల్ రావు, గుండపనేని మురళి, గుండపనేని నరేష్,గాదె కిరణ్, పాశం నాగేశ్వరావు ,పాశం శ్రీను,కోట ఉపేంద్ర, కొండపల్లి మురళి,గుమ్మా సతీష్, అనంగి రవి,ముళ్లపాటి నాగేశ్వరావు శ్రీరామ పాదయాత్ర కార్యక్రమం లిపాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలు మూలంగా పెరుగుతున్న నిరుద్యోగం,పేదరికం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతురాంబాబు**

**వైరా.సూర్యమేజర్ న్యూస్:ః**




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు మూలం గా నిరుద్యోగం, పేదరికం పెరిగింది అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.శనివారం పాలడుగు గ్రామం లో జరిగిన వైరా మండల సిపిఎం శిక్షణ తరగతులు సందర్భంగా సిపిఎం జెండా ను ఎస్ కె అబ్దుల్ రెహమాన్ ఆవిష్కరించారు, ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు వర్తమాన రాజకీయ ఆర్థిక రాజకీయ పరిస్థితులపై ప్రసంగించారు, కేంద్ర ప్రభుత్వ శాఖల లో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయటం లేదని అన్నారు, దేశం లో మొదటిసారి ప్రతిష్టాత్మక ఐఐటీ లో చదువుతున్న విద్యార్థులకు కూడా క్యాంపస్ సెలెక్షన్ లో ఉద్యోగాలు రావడం లేదనే వార్తలు దేశ యువత భయ ఆందోళన గురిచేస్తుంది అని అన్నారు, దేశం లో 80 కోట్ల మంది ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అని,22 కోట్ల మంది ప్రజలు పేదరికం లో ఉన్న పరిస్థితి ఉందని మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం తీవ్ర ఒత్తిడి గురి అవుతూ దిగుబడులు గణనీయంగా పడిపోతూ రైతులు ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని అన్నారు , అవకాశవాద రాజకీయాలు నడుపుతూ ప్రజలను మభ్య పెట్టే పాలక వర్గ రాజకీయాలకు వ్యతిరేక పోరాటం చేసే దిశగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు,మతం – మతోన్మాద రాజకీయాలు పై సిపిఎం జిల్లా రాజకీయ విద్య సభ్యులు బోడపట్ల రవి మాట్లాడుతూ మతం వ్యక్తిగతం , మతోన్మాదులు మతం రాజకీయాల్లో చొప్పించి విభజన రాజకీయాలు నడుపుతూ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలు వ్యతిరేకించాలని కోరారు, ఈ రాజకీయ శిక్షణా తరగతులకు మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సినీయర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు,శీలం వెంకటరెడ్డి, జెరిపోతుల పుష్పా రాజ్యం, జయరాజు, షైనాబీ, సుధాకర్, ప్రభాకర్,నల్లమల కోటేశ్వరరావు, చింతనిప్పు చంద్రరావు, మేడా శరబంధి, బుగ్గ వెంకటేశ్వరరావు, ఎస్ కె మౌలాలి,రహెనా, మజీద్ బీ, ఫాతిమా, రామయ్య, రాజబాబు, సామినేని వెంకటేశ్వరరావు,బిలాల్ ఎస్ ఎఫ్ ఐ వైరా డివిజన్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు కార్యదర్శి కోట ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# పాల నాణ్యతతోనే రైతులకు ఆర్థికాభివృద్ధి

**-సొబ్బాయి గూడెంలో నూతన అనలైజర్ సెంటర్ ప్రారంభం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పాల నాణ్యత మెరుగుపరిచేందుకు కచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు తిరువూరు క్లస్టర్ పరిధిలోని పెనుబల్లి మండలం సొబ్బాయి గూడెం లో నూతన అనలైజ్ సెంటర్ ని సంఘం అధ్యక్షులు గోదా రాణి, తిరువూరు క్లస్టర్ మేనేజర్ టి. సాంబమూర్తి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ సాంబమూర్తి మాట్లాడుతూ నాణ్యత లేని పాల వల్ల రైతులు,పాల సంఘాల యూనియన్ నష్టపోతున్నాయని వాటిని అధిగమించడానికి అధునాతన టెక్నాలజీ కలిగిన



ఎక్విప్మెంట్లను ఉపయోగించి ఖచ్చితమైన పాల నాణ్యతను తెలుసుకోవడం వలన రైతులు, పాల సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి పొందుతారని అన్నారు. యూనియన్ నుంచి అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, అధిక ధర, ధర వ్యత్యాసాలు మొదలగు వాటి పై ప్రతి రైతుకి అవగాహన కల్పించండం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలక వర్గ సభ్యులు, సూపర్వైజర్ బి నరసింహారావు, ప్రభాకర్, వేతన కార్యదర్శి గోదా చెన్నారావు, రైతులు పాల్గొన్నారు.